తెలంగాణ TELANGANA MUCHATLU
# ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ | తెలుగు దిన పత్రిక

సంపుటి : 2 | సంచిక : 303 | ఆదివారం | 06 - 04 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in




# బీజేపీ వర్సెస్ ఎంఐఎం?

- క్రాస్ ఓటింగ్ పైపూ ఆశలు
- వరీ మీర్జా రియాజ్ ఉల్ అసన్?
- నెల రోజుల క్రితమే బీజేపీ తీన్‌మార్..?

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**

హైదరాబాద్ స్థానిక సంస్థల కేటగిరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ అనివార్యమైంది. ఇప్పటి వరకు ఎంఐఎం, కాంగ్రెస్ అవగాహనతో ఎమ్మెల్సీ సీటును ఎంఐఎం ఏకగ్రీవంగా ఎగురేసుకుపోతుందని భావించిన రాజకీయ వర్గాలు ఇప్పుడు బిజెపి కూడా పోటీలో నిలవడంతో గెలుపు ఎవరిదనేది ప్రధానంగా చర్చ మొదలైంది. హైదరాబాద్‌లో స్థానిక సంస్థ కేటగిరీ ఎమ్మెల్సీలో బిజెపికిగానీ, బిఆర్ఎస్‌కు గానీ పూర్తిస్థాయి లో బలం లేదు. దీంతో వీరు పోటీలో నిలవరనేది ప్రచారం జోరుగా సాగింది. కాంగ్రెస్, ఎంఐఎంలు అవగాహనతో ఎమ్మెల్సీని మరోమారు ఎంఐఎంకు దక్కుతుందని భావిస్తూ వ స్తున్నారు.అయితే, నామినేషన్లకు చివరి రోజున బిజెపి నామినేషన్ దాఖలు చేయడంతో ఓటింగ్ తప్పనిసరిగా మారింది. ప్రస్తుతం స్థా నిక సంస్థల కేటగిరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక సంస్థలు జిహెచ్‌ఎంసి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులు ఉన్నాయి. కంటోన్మెంట్ బో ర్డుకు ఎన్నికలు జరగనందున సభ్యులెవ్వరూ లేరు. ఇక జిహెచ్‌ఎంసిలో హైదరాబాద్ జిల్లా పరిధిలోకి వచ్చే కార్పోరే టర్లు, ఎక్స్‌అఫిషియో సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. ఇందులో బిజెపి, బిఆర్ఎస్‌లకు ఎంఐఎం పార్టీకన్నా తక్కువగా ఓట్లు ఉన్నాయి. హైదరాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క కార్పొరేటర్ కూడా లేరు. ఇక ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా రాజ్యసభ కు ప్రాతినిథ్యం వహిస్తున్న ఒక్క ఎంపీ ఉన్నా రు.దీంతో కాంగ్రెస్ పార్టీ పోటీలో లేదు. లోకల్ బాడీ కేటగిరీ ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. ఈ సీటును గెలుచుకునేందుకు బీజెపి రంగంలోకి దిగినట్టు చర్చ మొదలైంది. ఈ ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్, బీజెపిలు అంతర్గతంగా చర్చించుకున్నాకనే బీజెపి పోటీలోకి వచ్చినట్టు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బీఆర్ఎస్‌కు హైదరాబాద్ జిల్లాలో కార్పొరేటర్లు 20 మంది, 11 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు మొత్తం ఓటర్లు 31మంది ఉన్నారు. బీజెపి నుంచి 20 మంది కార్పోరేటర్లు, 6 మంది ఎక్స్‌అఫిషియో సభ్యులు మొత్తం ఓటర్లు 26 మంది బలం ఉంది. ఎంఐఎం పార్టీకి కార్పొరేటర్లు 41 మంది, ఎక్స్‌అఫిషియో సభ్యులుగా 7 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎంపి, ఒక ఎమ్మెల్సీ మొత్తం ఓటర్లు 50 మంది ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎక్స్ అఫిషియో సభ్యులు 5 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఓటింగ్ జరిగితే ఎంఐఎం గెలవడం ఖాయ ంగా కనిపిస్తుంది. అయితే, బీజెపి పోటీకి దిగడంతో ఒక్కసారిగా రాజకీయ సమీ కరణలు మారాయి. మొత్తం ఓటర్లుగా 112 మంది ఉండగా ఇందులో కార్పొరేటర్లు 81 మంది, ఎక్స్ అఫిషియో సభ్యులు 31 మంది ఉన్నారు. అభ్యర్థి గెలవాలంటే 57 ఓట్లు రావాల్సి ఉంది. ఇటు ఎంఐఎంకు 50 మంది ఉండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు 6 మంది ఉండటంతో ఈ రెండు పార్టీలు ఈపాటికే అవగాహనతో ఉన్నట్టు ప్రచారంలో ఉంది. కాంగ్రెస్, ఐఎంఎంలు కలిస్తే 56 ఓట్లు, బీజెపి బీఆర్ఎస్‌లు కలిస్తే 56 ఓట్లు రావడం ఖాయంగా కనిపిస్తుంది. అయితే, కొందరు కార్పొరేటర్లు బీఆర్ఎస్, బీజెపిల నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన విషయం తెలిసిందే.ఎమ్మెల్యే కేటగిరీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 8 మంది ఎమ్మెల్యేలు ఉన్న బీజెపి పోటీకి దిగలేదు. కానీ, ఇప్పుడు స్థానిక సంస్థల కోటాలోని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలంటే 57 ఓట్లు కావాల్సి ఉండగా.. 25 మంది ఓటర్లున్న బీజెపి పోటీలోకి దిగడం రాజకీయ వర్గాలను కాస్తంత ఆలోచనల్లోకి నెట్టేసింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌తో బీజెపి చర్చించిన అనంతరమే బీజెపి పోటీలోకి వచ్చినట్టు, ఈ రెండు పార్టీల ఓట్లను లెక్కించుకుని మరీ రంగంలోకి చేరినట్టు తెలుస్తుంది. ఈ రెండు పార్టీలు కలిస్తే ఓట్లు 56గానూ ఉన్నాయి. అయితే, ఆ రెండు, ఈరెండు పార్టీల బలాబలాలు మాత్రం సమంగా కనిపిస్తున్నాయి. ఏ పార్టీ ఓట్లు క్రాస్ జరుగుతాయనేది ఆసక్తికరంగా మారింది.ప్రతిష్టాత్మకంగా మారిన ఎమ్మెల్సీ ఎన్నికలో ఇరు పార్టీలకు క్రాస్ ఓటింగ్ బెంగపట్టుకుంది. పార్టీ విప్ జారీచేసినా.. సభ్యులు ఎవరికి ఓటు వేస్తారనేది సందేహాన్ని రేకెత్తిస్తుంది.

### వరీ మీర్జా రియాజ్ ఉల్ అసన్?

మీర్జా రియాజ్ ఉల్ అసన్ 2019లోనే ఎమ్మెల్సీ ఎన్నికయ్యారు. కానీ ఆ పదవి 2023తోనే ముగిసింది. అందుకే ఇప్పుడు మరో ఛాన్స్ ఇస్తున్నారు. ఆయన 2009లో నూర్ ఖాన్ బజార్, 2016లో డబిర్‌పురా కార్పొరేటర్‌గా విజయం సాధించారు.
ఎవరీ గౌతమ్‌రావు? ఆయన్ని రాజాసింగ్ ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?
బీజేపీ తరపున పోటీ చేస్తున్న గౌతమ్‌రావు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. ఎప్పటి నుంచో పార్టీకి పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి పని చేస్తున్నారు. ఆయన పనిచేశారు. అభ్యర్థిగా గౌతమ్ రావును ప్రకటించడంపై ఎమ్మెల్యే రాజాసింగ్ మండిపడుతున్నారు. కిషన్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన పార్లమెంట్ నియోజకవర్గానికే పదవులు ఇస్తున్నారని మిగతా బీజేపీ నాయకులు, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గులాంగిరీ చేసేవాళ్లకే పదవులు కట్టబెడుతున్నారని ఆసంతృప్తి వ్యక్తంచేశారు.

### నెల రోజుల క్రితమే బీజేపీ తీన్ మార్

నెల రోజుల క్రితం జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేరుగా రెండింటిని కైవశం చేసుకున్న బీజేపీ మరో స్థానంలో మద్దతుదారుణ్ని గెలిపించుకుంది. ఉమ్మడి కరీంనగర్- ఆదిలాబాద్- నిజామాబాద్- మెదక్ జిల్లాల పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ సీట్లను బీజేపీ తన ఖాతాలో వేసుకుంది. బిజెపి నేతలు మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి ఈ రెండు స్థానాల్లో ఘన విజయం సాధించారు. ఉమ్మడి వరంగల్- నల్గొండ- ఖమ్మం టీచర్ నియోజకవర్గంలో బీజేపీ మద్దతు పలికిన పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి ఎంగిలి శ్రీపాల్ రెడ్డి కూడా గెలుపొందదారు.?

# కొత్తగూడంలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం

- ముఖ్యమంత్రి ఆమోదం
- మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ గా అప్ గ్రేడ్
- అభివృద్ధి దిశగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
- ఫలించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ
- దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ
- జాతీయస్థాయిలో భద్రాద్రి కొత్తగూడెనికి ఖ్యాతి
- సీఎం రేవంత్ కు తుమ్మల ధన్యవాదాలు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయాన్ని మంజూరు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమోదం తెలిపారు. మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మారుస్తున్నట్లు ప్రకటించారు. సీఎం ప్రకటనతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు శ్రమ ఫలించింది. అన్ని సహజ వనరులు మెరుగైన అవకాశాలు ఉన్న మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేయాలని మంత్రి తుమ్మల పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రాలు అందచేసిన విషయం తెలిసిందే. మంత్రి తుమ్మల విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్ సానుకూలంగా స్పందించి యూనివర్సిటీని మంజూరు చేస్తూ ప్రకటన జారీ చేశారు. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటుతో అంతర్జాతీయ ఖ్యాతి లభించనుంది. దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ని కొత్తగూడం జిల్లాలో మంజూరు చేయడం ఉమ్మడి జిల్లాకు లభించిన గొప్ప గౌరవంగా చెప్పవచ్చు.

**300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం....**

సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేనివిధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపుదిద్దుకోనుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాదిమందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారనుంది. మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడం ద్వారా వేలాదిమంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషిస్తాయి. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సుల అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు.. ■ మిగతా 8లో..



# ఏప్రిల్ 30 వరకు రేషన్ కార్డుల దరఖాస్తుకు అవకాశం

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**

తెలంగాణలోని రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ కేవైసీ గడువును ఏప్రిల్ 30 వరకు పొడిగించింది. వాస్తవానికి మార్చి 31 తేదీ వరకే ఈ కేవైసీ పూర్తి చేసుకునేందుకు గడువు ముగిసింది. కేంద్ర ప్రభుత్వం మరో నెల పొడిగింపు ప్రకటనతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఊరట కల్పిస్తూ ఈ నిర్ణయం తీసుకుంది. రేషన్ కార్డుదారులకు సబ్సిడీ పంపిణీలో పారదర్శకత నిర్ధారించడంతో పాటు అనర్హులకు కార్డుల ఏరువేతపై కేంద్రం ఫోకస్ చేస్తుంది. జాతీయ ఆహార భద్రత చట్టం కింద రేషన్ కార్డుదారులకు పలు రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలు ఉచిత బియ్యం అందిస్తున్నాయని తెలిసిందే. మార్చి 31లోగా ఈకేవైసీ పూర్తి చేయని వారికి రేషన్ కార్డులు రద్దు చేయాలని ప్రభుత్వం ప్రకటించింది. కానీ సర్వర్లు ప్రాబ్లమ్ ఉండటం, లబ్దిదారులకు ప్రభుత్వ ప్రయోజనాలు, సంక్షేమం దూరం కావొద్దని భావించి కేంద్రం ఏప్రిల్ వరకు ఈకేవైసీకి గడువు ఇచ్చింది. దాంతో రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ కార్డుదారులకు ఏప్రిల్ నెలాఖరులోగా ఈకేవైసీ పూర్తి చేసుకోవడానికి అవకాశం కల్పిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈకేవైసీ పూర్తి చేసుకునేందుకు గతంలో పలుమార్లు గడువు పొడిగించింది. ఇటీవల ఏప్రిల్ 30 తేదీ వరకు ఈకేవైసీకి గడువు ఇచ్చింది. ఈకేవైసీ ప్రక్రియ కోసం డెడ్ లైన్ పొడిగించడం ఇది నాలుగోసారి అని, ప్రస్తుతం రేషన్ కార్డులు ఉన్న వారికి ఇక భవిష్యత్తులోకి గడువు పొడిగింపు ఉందని కేంద్రం స్పష్టం చేసింది. పారదర్శకత కోసం, అక్రమాలు అరికట్టేందుకు చేసే ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయకపోవడం లబ్ధిదారుల నిర్లక్ష్యమని అధికారులు అంటున్నారు. ఏప్రిల్ 30 తేదీలోగా ఈకేవైసీ పూర్తి చేసుకున్న రేషన్ కార్డుదారులు మాత్రమే ప్రయోజనాలు పొందనున్నారు. తరువాత ఈకేవైసీ పూర్తి చేసుకోని రేషన్ కార్డు దారులకు బియ్యం, సహా రేషన్ సరుకులు అందించరు. అలాంటి రేషన్‌కార్డులను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచించింది. ఈ ఈకేవైసీ ప్రక్రియను డీలర్లను సంప్రదించి పూర్తి చేయవచ్చు. గడువు ముగుస్తుందని మార్చి నెలాఖరులో రేషన్ షాపులకు క్యూ కట్టడం, ఆన్ లైన్ పోర్టల్ లో ప్రయత్నించడంతో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దాంతో ప్రభుత్వం మరో నెలల రోజులు ఈకేవైసీ గడువు పొడిగించింది. రేషన్ షాపులు, ఆధార్ కేంద్రాలు లేదా ఆన్‌లైన్ పోర్టల్‌లను సంప్రదించి వ-ఐజఅ ప్రక్రియను సులభంగా చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. చివరి తేదీ వరకు ఎదురుచూడకుండా వీలు చూసుకుని, సాధ్యమైనంత త్వరగా రేషన్‌కార్డు దారులు ఈకేవైసీ పూర్తి చేసుకుని కార్డు రద్దు అవకుండా, లేక రేషన్ సరుకులు నిలుపుదల చేయకుండా జాగ్రత్త పడాలని చెబుతున్నారు. ఎంత బిజీగా ఉన్నా తప్పకుండా ఈకేవైసీ ప్రక్రియను ఏప్రిల్ నెలాఖరులోగా చేసుకుని లబ్ధిదారులు కేంద్రం, రాష్ట్రం అందిస్తున్న ప్రయోజనాలను పొందాలని సూచించారు.మరోవైపు తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు ఈ నెల నుంచి సన్న బియ్యం అందిస్తోంది. ఉగాది పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టారని తెలిసిందే. కొత్త రేషన్ కార్డులకు సైతం దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని.. అప్లికేషన్లు పరిశీలించి జారీ చేస్తూనే ఉంటామన్నారు. రెండు రకాలుగా కొత్త రేషన్ కార్డులను జారీ చేయనుంది ప్రభుత్వం. ఇదివరకే ఉన్న వారి కార్డులను సైతం అప్ డేట్ చేసి ఏటీఎం, పాన్ కార్డు తరహాలో ఉండే కార్డులను అందజేయనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇటీవల తెలిపారు.

# బనకచర్లపై సుప్రీంకు టీ సర్కార్

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై తెలంగాణ సర్కారు గరం గరం అవుతోంది. ఆ రాష్ట్రంలో నిర్మించనున్న ప్రాజెక్టులపై న్యాయపోరాటానికి సిద్ధమవుతోంది. దీనిపై స్టాండింగ్ కమిటీ, ఏజీతో నీటిపారుదల శాఖ మంత్రి చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఒకట్రెండు రోజుల్లో ఈ కీలక నిర్ణయం వెల్లడించే ఛాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. కృష్ణా నదిపై రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, గోదావరి నదిపై బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేసి నీటి కొరత లేని ఆంధ్రప్రదేశ్ చూడాలని సీఎం చంద్రబాబు కలలుకంటున్నారు. ఈ ఆలోచనలపై తెలంగాణ సర్కారు ఆగ్రహం వ్యక్తంచేస్తోంది. నిబంధనలు పాటించుకుండా ఎలాంటి సంప్రదింపులు లేకుండా ఇష్టం వచ్చినట్టు ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని ఫుల్ ఫైర్ అవుతోంది. దీన్ని నిలువరించేందుకు ప్రాజెక్టులను అడ్డుకునేందుకు సిద్ధమవుతోంది. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్,బనకచర్ల ప్రాజెక్టు రూల్స్‌ను అతిక్రమించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తుందని చెప్పి సుప్రీంకోర్టులో పిటిషన్ వేయనుంది తెలంగాణ ప్రభుత్వం. ఈ మేరకు అధికారులు, ఏజీ, స్టాండింగ్ కమిటీతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంప్రదింపులు జరుపుతున్నారు. తెలంగాణ నీటిని అక్రమంగా వాడుకోవడమే కాకుండా ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రాజెక్టులు నిర్మిస్తున్నారని కోర్టు దృష్టికి తీసుకురానున్నారు. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేసేలా బనకచర్ల ప్రాజెక్టు ఏపీ రూపొందిస్తోందని ఉత్తమ్ తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల గోదావరి నీటిని బొల్లపల్లి రిజర్వాయర్, బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ సీమకు తరలిస్తారని వెల్లడించారు. కేంద్ర జల వనరుల సంఘం, జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ, ఎపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏకపక్షంగా ఈ నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. ఇది 1980లో జీడబ్ల్యూడీటీ ట్రైబ్యునల్ ఉత్తర్వులు, 2014 ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టాలను అతిక్రమించినట్టేనని అభిప్రాయపడ్డారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఇప్పటికే తాము చేసిన విజ్ఞప్తిని కేంద్రం స్పందించిందని ఉత్తమ్ వెల్లడించారు. పర్యావరణ, అటవీ, వాతావరణ శాఖ నిపుణుల కమిటీ ఆదేశాలు జారీ చేసినట్టు వివరించారు. తమ పోరాట ఫలితంగానే ఆ ప్రాజెక్టును ముందున్న స్థితికి తీసుకురావాలని ఆదేశించినట్టు పేర్కొన్నారు. ఆ ప్రాజెక్టు విషయంలో ఇంత జరిగినా ఆంధ్రప్రదేశ్ వెనక్కి తగ్గడం లేదని అందుకే కోర్టుకు వెళ్లబోతున్నామని తెలిపారు. ఈ ప్రాజెక్టుల వల్ల భద్రచలం ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ఉత్తమ్. అందుకే వాటిని ఎన్ని పోరాటాలు చేసైనా అడ్డుకుంటామన్నారు. గత పదేళ్లుగా తెలంగాణలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ వీటిని సరిగా డీల్ చేయలేదని ఆరోపించారు. అందుకే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు చేశాయని అన్నారు. ఇకపై అలా జరగదని స్పష్టం చేశారు.



## స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త రాజకీయవేత్త బాబూ జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడు

**- డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**

**కూకట్‌పల్లి తెలంగాణ ముచ్చట్లు :**

స్వతంత్ర సమర యోధుడు బాబు జగ్జీవన్ రామ్117 వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లిలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షాపుల్లర్స్ కాలనీలో మహనీయునికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారావు మాట్లాడుతూ జగ్జీ వన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త రాజకీయవేత్త అని బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చి అతను బాబూజీగా ప్రసిద్ధుడయ్యాడని భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారని 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడనీ ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని తెలిపారు. ఈ కార్యక్రమానికి డివిజన్లోని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, బాబు, యశ్వంత్, ప్రవీణ్, విక్రం, బాబు, మురళి, రాజేందర్, రామచందర్, బాబురావు, సోమయ్య, కె.వి. రావు, జై, కిరణ్, వెంకట్, రాములు, రాజు, రవీందర్, హరీష్, వినయ్, నవీన్, రవి, వెంకటేష్, మురళి, శానప్ప, మోహన్ చారి, రామ్మూర్తి, మాధవి రెడ్డి, శైలజ, అనురాధ, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## కుల రహిత సమాజం కోసం పోరాడిన మహానుభావుడు బాబు జగ్జీవన్



**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్‌పల్లి ఏప్రిల్ 5 న్యూస్ 10,**

కూకట్ పల్లి నియోజకవర్గం నియోజకవర్గం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలా నగర్ నరసాపూర్ క్రాస్ రోడ్‌లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం పోరాడిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియచెప్పే బాధ్యత మనందరికీ ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, ముద్దం నరసింహ యాదవ్, మందాడి శ్రీనివాస్ రావు, నియోజక వర్గం నాయకులు, మహిళలు నాయకులు సభ్యులు పాల్గొన్నారు

## కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్



**- కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి**

**కూకట్ పల్లి ఏప్రిల్ 5 న్యూస్ 10,**

మల్కాజ్గిరిపార్లమెంట్ పరిధిలోని కూకట్‌పల్లిని యోజకవర్గం లోలికూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంరం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాల వేసి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని ఇండో పాక్ యుద్ధంలో ఆయన భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి. సంజీవరావు, మేకల మేకల్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర కుమార్, దేవ సహాయం, రేష్మ, సరోజ, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-ముఖ్య అతిథిగా హాజరైన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ**

**కూకట్ పల్లి ఏప్రిల్ 5 న్యూస్ 10,**



శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ షాలో తో కలసి సన్మానం చేసి కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎన్ చంద్రకాంత్, సంజీవరెడ్డి, కార్పొరేటర్ రోజా దేవి, గొట్టుముక్కల భాస్కరరావు, గొట్టుముక్కుల పాండురంగారావు, గొట్టుముక్కుల దేశాలు, ఆర్ కార్తీక్ రావు, కురుమూర్తి స్వామి, మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు రామచంద్ర రావు జి నర్సింగరావు, డాక్టర్ వంశీ, తాండవ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, భగవాన్,శ్రీధర్,సూర్యనారాయణ, సుధాకర్, జి ప్రసాద్, వెంకట్ రాజ్, పురుషోత్తం,కిషోర్,భాస్కర్‌రెడ్డి,వెంకటేశ్వరరావు, మూర్తి, గ్రానైట్ సూర్య నారాయణ, కిషోర్, నాయకులకు కమిటీ సభ్యులు కాలనీవాసులు మహిళ సోదరీ మణులకు నా మిత్రులకు పత్రిక సోదరులకు నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరున జె. పురేందర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## పెద్దమందడి బిజెపి విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం

**వనపర్తి,తెలంగాణ ముచ్చట్లు:**



పెద్దమందడి బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముప్పూరి చెన్నయ్య అధ్యక్షతన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే స్థానిక ఎన్నికల దృష్ట్యా పార్టీ స్థానిక నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికలకు బిజెపి శ్రేణులు సన్నద్ధం కావాలని అన్నా రు.స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం పూర్తిస్థాయి మండల కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి ,మండల అధ్యక్షుడు ముప్పూరి చెన్నయ్య, ఉపాధ్యక్షులు చిన్నగుంట రాములు ,చెరువు రాములు ప్రధాన కార్యదర్శి చక్క మధు, చిట్యాల దత్తాత్రేయ రెడ్డి, కార్యదర్శులు జి వెంకటేష్, బాలరాజ్, కోశాధికారి సింగారం కర్ణాకర్, కార్యవర్గ సభ్యులు కావలి ఆంజనేయులు, కొంటెమోని యాదగిరి, యువ మోర్చా అధ్యక్షులు రుక్మారెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షులు కావలి అశోక్, మహిళా మోర్చా అధ్యక్షులు కావలి సరస్వతి, గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంతు నాయక్ బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి





**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘన నివాళి అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు. సమసమాజ స్థాపన కోసం బాబూ జగ్జీవన్ రామ్ జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లాంఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, సిఐలు స్వామి, రమేష్, ఆర్ ఐ కామరాజు ,సెక్షన్ సూపరిండెట్ జానకి రామ్, ఐటి కోర్ టీమ్ ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యపడుతుంది

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



అట్టడుగు, వెనుకబడిన వర్గాలకు రాజకీయ,ఆర్థిక అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీకి తప్ప మరి ఏ పార్టీకి సాధ్యపడదని, అంటరానితనంతో, సమాజానికి దూరంగా విసిరి వేయబడ్డ దళితుల ను అక్కున చేర్చుకొని ఉన్నత స్థానాలను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని మల్లి బాబు యాదవ్ అన్నారు. శనివారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దళిత కులంలో జన్మించి, దళితుల అభివృద్ధి కోసం నిత్యం కృషి చేశారని, మన దేశ ఉప ప్రధానిగా, వివిధ శాఖలకు కేంద్రమంత్రిగా వ్యవహరించారని, జ్యోతిరావు పూలే అడుగుజాడలలో , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తో పాటు అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషిచేసి కేంద్రంలో ఉన్నత స్థానాన్ని అలంకరించి, రాజ్యాంగ నిర్మాతగా, ప్రపంచ దేశాలలో సైతం వీరిద్దరూ అనుసరించిన విధానాలే మార్గదర్శకాలు అయ్యాయని, ఇంత గొప్పవారిగా తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ పార్టీకి మాత్రమే సాధ్యపడుతుందని మల్లిబాబు యాదవ్ తెలిపారు. అదే రాజ్యాంగాన్ని ఈరోజు మార్చాలని ప్రయత్నిస్తున్న పాలకులకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు బాదావత్ నాగరాజు పాటిబండ్ల ప్రసాదు, గుగులోతు రవి నరేష్,మేకల మహేష్ బాబు, ఉబ్బని నాగార్జున వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలి







**-విద్యతో జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు**
**-మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి**
**-స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలనే సూక్తిని బాబు జగ్జీవన్ రామ్ పాటించారని, తన కుమార్తెను ఉన్నత విద్య చదివించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావులతో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహనీయుల జీవితాల నుంచి మనం స్ఫూర్తి పొందేందుకు జయంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. ప్రస్తుతం మనకు విద్య, ఇతర రంగాలలో అవకాశాలు లభిస్తున్నాయంటే దానికి గతంలో మన పూర్వీకులు చేసిన శ్రమ ఎంతో ఉందని అన్నారు. 80 సంవత్సరాల క్రితం మనకు విద్య అవసరం లేదు, పరిపాలన చేత కాదు వంటి కారణాలు చెబుతూ అనేక రకాలుగా విభజించేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి అనేక మంది మహనీయులు, పెద్దలు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, కుటుంబాల గురించి ఆలోచించకుండా దేశం బాగు కోసమే పని చేశారని అన్నారు. ఎటువంటి పరిస్థితులలో జన్మించినా విద్య ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మహనీయులు నిరూపించారని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు త్రాగునీరు అందించడంలో వివక్షను గమనించి దానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, అన్యాయాన్ని ఎదురించాలని ఆయన మనకు బోధించారని అన్నారు. విద్యతో మంచి ఉపాధిని సంపాదించి ఆర్థికంగా బలోపేతం అవుతూ సమాజంలో మరో నలుగురికి సహాయం చేస్తూ కూడా అన్యాయం ఎదిరించవచ్చని, శాంతి మార్గంలో కూడా వివక్షతను పారద్రోలవచ్చని మన దేశం నిరూపించిందని అన్నారు.

మనం ఆశిస్తున్న మా ర్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావా లని కలెక్టర్ సూచించారు. బయట చెప్పే సూక్తులను ఇంట్లో పాటిస్తూ ఆనాటి రోజులలో కూతురిని చదివించిన మహనీ యులు బాబు జగ్జీవన్ రామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అనే రోజులలో తన కుమార్తెను సివిల్ సర్వీ స్ వరకు చదివించారని అన్నారు. మహనీయులు సమాజంలో మార్పు కోసం పని చేశారని, వారిని ఒక వర్గానికి మాత్రమే పరి మితం చేయవద్దని అన్నారు. భారత దేశం ఎదుర్కొన్న ఆహార సంక్షోభ సమయాల్లో హరిత విప్లవం తీసుకుని రావడంలో జగ్జీవన్ రామ్ కృషి ఉందని అన్నారు. నేడు పేదలకు ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుందంటే గతంలో ఇటువంటి మహనీయులు చేసిన కృషి కారణమని కలెక్టర్ తెలిపారు. సమాజంలో వేల సంవత్సరాల నుంచి అణిచివేతకు గురై వెనుకబడిన వర్గాలకు దేశ సంపదలో మొదటి హక్కు కల్పించి, వారిని ఇతర వర్గాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు వివిధ శాఖలు పని చేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. దేశంలో ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు సమానంగా అందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. మనం వ్యక్తిగతంగా ఎదగడం ముఖ్యం కాదని, మనం ఎదిగే సమయంలో మరో నలుగురికి తోడ్పాటు అందించాలని, అప్పుడే జీవితానికి ఒక సార్ధకత ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ బాటలో పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. చిన్న గ్రామంలో జన్మించినా దేశంలో అనేక సంస్కరణలు తీసుకొని రావడంలో కృషి చేశారని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్ లో అతి చిన్న వయస్సులో స్థానం సంపాదించుకున్నారని, 40 సంవత్సరాల పాటు అనేక మంత్రిత్వ శాఖలలో పని చేసి దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పేదల ఆకలి తీర్చేందుకు హరిత విప్లవం తీసుకుని వచ్చారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె లోకసభ స్పీకర్‌గా ఉన్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావడం జరిగిందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల చరిత్ర ప్రతి ఒక్కరికి తెలియజేయాలని జయంతి ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. భవిష్యత్తు తరాలకు మహనీయుల చరిత్ర, ఆశయాలు ఆలోచన విధానం తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు,




## జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్

**-రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి**
**- కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

రాజ్యాంగంలో పొందుపరచిన హక్కులను కాపాడుకోవడానికి ప్రజలంతా ఏకమై పార్టీలకతీతంగా రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని హక్కులను కాపాడుకోవాలని కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి అన్నారు. శనివారం ఖమ్మం నగరంలోని 3వ పట్టణంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరచిన ప్రకారం బడుగు బలహీన వర్గాలతో పాటు దళిత గిరిజనులకు రిజర్వేషన్లతో పాటు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా కల్పించాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని అన్నారు అలాగే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని కూడా ఆనాడు ఇందిరాగాంధీ హయాంలోనే పొందుపరిచారని ఆయన చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఈ దేశంలో, రాష్ట్రంలో పేద ప్రజలకు దళిత గిరిజనులకు న్యాయం జరుగు తుందని అని చెప్పారు. రాజ్యాంగం రక్షణ కోసం గ్రామస్థాయి నుండి యువకులు ప్రజలు చైతన్యం కావాలని ఆయన కోరారు ఆనాడు ప్రధాని మన్మోహన్ సింగ్ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని నేడు ఆ పథకం దేశవ్యాప్తంగా కోట్లాదిమందికి ఉపాధి హామీ కల్పిస్తుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రసాద్, ఖమ్మం నగర మేయర్ నిరాజ, కాంగ్రెస్ నాయకులు బాల గంగాధర్ తిలక్, బాణాల లక్ష్మణ్, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పథకం పేదలకు వరంలాంటిది



**గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం పేదలకు వరం లాంటిదని పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి(బంగ్లా బాబు) అన్నారు. శనివారం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... నిరుపేదలకు ఉచితంగా సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా నేడు పేదలకు నిజమైన ఆహారం భద్రత అని పేర్కొన్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు డిఎస్ మహేష్, డీలర్ విజయ్ కుమార్, డీలర్ కేతమ్మ, డీలర్ శ్రీనివాసులు, మాజి సర్పంచ్ బాలచంద్రయ్య, యాదయ్య, తిరుపతయ్య, నక్కల భాస్కర్, అనంతరెడ్డి, ఎరుకలు శాంతయ్య, మిల్లర్ రాజు, రామచంద్రయ్య, మల్లన్న,లాల్, శశివర్ధన్ రెడ్డి, షాబుద్దీన్, కృష్ణ సాగర్, మల్ల శ్రీకాంత్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ జమ్మిబండ క్యాంపస్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు




**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

నారాయణ జమ్మిబండ క్యాంపస్‌లో ప్రిన్సిపాల్ రేఖ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేషన్ వేడుకలు అంబరాన్నంటాయి . ఈ వేడుకలో చాంప్స్ విద్యార్థులకు కిడ్స్ విద్యార్థులకు గ్రాడ్యు యేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజీఎం రాంకీ విచ్చేసి పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చిన్ననాటి నుండే పిల్లలకు ఇలాంటి వేడుకల వల్ల సృజనాత్మకత మరియు ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ క్రాంతి కుమార్, హెచ్ ఆర్ సతీష్, హై స్కూల్ కో ఆర్డినేటర్ ప్రవీణ్, చాంప్స్ కో ఆర్డినేటర్ వినోద, కిడ్స్ కో ఆర్డినేటర్ నీలిమ, ఏడి షరీఫ్, చాంప్స్ వీపీ అష్రఫ్, కిడ్స్ వీపీ అనూష, ఏఓ నరసింహారావు, తల్లితండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగించాలి

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామపంచాయతీ ఆవరణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డిఎస్ మహేష్ మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం, సామాజిక సమానత్వం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడని, ఉత్తమ పార్లమెంటు మెంబర్‌గా, కులరహిత సమాజం కోసం అహర్నిశలు పోరాడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ మహేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మల్లికార్జున్, డీలర్ విజయ్ కుమార్, రామచంద్రయ్య, బిజెపి రమేష్, తిరుపతయ్య,డీలర్ కేతమ్మ, గుండెల ఆంజనేయులు, మహేష్ రెడ్డి, శశివర్ధన్ రెడ్డి, నాగభూషణ్, నక్కల భాస్కర్, ఎరుకలి శాంతయ్య, లింగంమూర్తి, ఏర్పుల రాములు, శివానంద, అనంతరెడ్డి, తిరుపతి రెడ్డి, గొల్ల మల్లన్న, వెంకటేష్, అన్నెలి బాలు, మల్లక్ శ్రీకాంత్, రాజేష్ గ్రామస్తులు, పాల్గొన్నారు.

## మున్నూరు కాపు ఆత్మ గౌరవ మహా ధర్నా సేన ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ..

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

మున్నూరు కాపు ఆత్మ గౌరవ మహా ధర్నా సేన ఆధ్వర్యంలో ఏప్రిల్ 13వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ లో మున్నూ రు కాపుల రణభేరి ఆయన తెలిపారు. ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా వైరా నియో జకవర్గ కన్వీనర్ గుత్తా నాగేశ్వర్ రావు సమక్షంలో శనివారం వైరా మండలం గన్నవరం గ్రామంలో చలో హైదరాబాద్ ఏప్రిల్ 13వ తేదీన ఇందిరాపార్క్ ధర్నా చౌక్‌లో జరిగే మున్నూరు కాపుల రణభేరి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో గుత్తా నాగేశ్వరరావు, కనిశెట్టి సతీష్, కోరే రాజేష్, రంగిశెట్టి శ్రీను, రంగశెట్టి రవి సిహెచ్ కాంతారావు, కడం హనుమంతరావు, మిర్యాల సాయి, మేడి అనిల్, కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు ప్రణాళికాబద్ధ కృషి చేయాలి





**-మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**
**-పోటీ ప్రపంచంలో ఎవరికి తక్కువ కాకుండా మనకు మనమే పోటీగా రాణించాలి**
**-బిసీ స్టడీ సర్కిల్ ను సందర్శించి, అభ్యర్థులకు పోటీ పరీక్షలపై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

పోటీ పరీక్షలలో అభ్యర్థులు ఉన్నతమైన లక్ష్యాలను నిరేశించుకోవాలని, వాటి సాధన దిశగా పట్టుదలతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం బైపాస్ రోడ్‌లోని జలగం వెంగళరావు తెలంగాణ బిసీ స్టడీ సర్కిల్ ను సందర్శించారు. గ్రూప్ డి, న్యాయ విభాగం, జూనియర్ లెక్చరర్, రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు, ఐ.డీ.బి.సి. వంటి వివిధ రకాల పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఏ పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు, ఎటువంటి పుస్తకాలు కావాలి, ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వారు అడిగిన వాటర్ కూలర్స్, స్టడీ చైర్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. పోటీ పరీక్షలకు సంబంధించి అప్ డేట్ అయిన పుస్తకాలను ఉంచాలని, అవసరమైన పుస్తకాల జాబితాను తయారు చేసి వెంటనే అందించాలని కలెక్టర్ నిర్వాహకులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభ్యర్థులతో సముహంగా కూర్చుని మాట్లాడుతూ... మన జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేలా లక్ష్యాలను పెట్టుకోవాలని, దాని సాధనకు నిజాయితీగా శ్రమ చేయాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసు కోవాలని, సాకులు వెతకకుండా ఉన్న సదుపాయాలను వినియోగించుకుంటే గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆస్కారం ఉందన్నారు. ఆలోచనతో పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ప్రతి ప్రయత్నంలో గొప్ప స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. మన బాధ్యతలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడితే విజయం వరిస్తుందని తెలిపారు. సులభమైన జీవితం ఎవరికి ఉండదని, తేలికగా లభిస్తే దాని విలువ మనకు తెలియదని అన్నారు. సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తి ఇచ్చే వారు ఉన్నారని అన్నారు. తాను చేరుకోని ఉన్నత స్థితిని బిడ్డలు, తన సాధించాలనే కష్టపడి చదువిస్తున్న తల్లి దండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని ఉద్బోదించారు. చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, 10వ తరగతి నుంచి తండ్రి తీసుకున్న శ్రద్ధ కారణంగా బాగా చదివానని అన్నారు. డిగ్రీ తర్వాత జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని సివిల్స్ పాస్ అయ్యానని అన్నారు. మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని అన్నారు. మనం గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత సమాజంలోని పదిమందిని ఆదుకొని వారు కూడా ఉన్నత స్థాయికి చేరుకునేలా కృషి చేయాలని అన్నారు మనతో మనం పోటీపడుతూ మన ఉన్నతికి మనమే ముందుకు బాటలు వేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ సందర్శన సందర్భంగా బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీలత, తదితరులు ఉన్నారు.

## జగజ్జీవన్‌కు కాంగ్రెస్ నివాళులు!

**సత్తుపల్లి,ఆర్ సి,తెలంగాణ ముచ్చట్లు:**

ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని అడసర్లపాడు గ్రామంలో గల బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద జగజ్జీవన్118 వ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విగ్రహానికి కాసర పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి జగజ్జీవన్ రామ్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసిన వ్యక్తి అని,స్వతంత్ర్య సమర యోధుడు బాబు బాటలో పయనించాలని కాంగ్రెస్ కార్యకర్తలకు కాసర పిలుపునిచ్చారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి,మాజీ జెడ్పీటీసీ బొమ్మనబోయిన వెంకటేశ్వ రరావు,అట్లూరి సత్యనారాయణరెడ్డి,కోటమర్తి సురేష్,వేల్పుల బుచ్చాలు,ప్రేమలత,రావుల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



## నాగులవంచ రేషన్ షాపులలో

# సన్నబియ్యం పంపిణీ ప్రారంభం

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్ర సృష్టించిందిమండల తహసీల్దార్ అనంతరాజు అన్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే –కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని గతంలో వినియోగదారుల ప్రాధాన్యత తక్కువ ఉన్న దొడ్డుబియ్యం పంపిణీ ఫలితంగా పునఃవిక్రయం మరియు మళ్లింపు చర్యలు జరిగేవని దాని వల్ల కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం జరిగిందని . ప్రజలు ఎక్కువగా సన్నబియ్యం ఇష్టపడుతున్నారని , వినియోగం కూడా ఎక్కువగా ఉందని మరియు దొడ్డు బియ్యం రీ సైక్లింగ్ ను అరికట్టడానికి చౌక దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీని ప్రభుత్వం ప్రారంభించినట్లు ఇది చారిత్రాత్మక నిర్ణయం అని, సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పేద ప్రజలకు ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతోంది అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ రేషన్ కార్డు లబ్ధిదారులకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ఈరోజు నాగులవంచ గ్రామంలోని రేషన్ దుకాణల నందు లబ్ధిదారులకు పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంభం వీరభద్రం,కాంగ్రెస్ పార్టీ మండల అదికార ప్రతినిది కూరపాటి కిషోర్,అలస్యం బసవయ్య, మండల కిసాన్ సెల్ అద్యక్షులు అత్మ కమిటి డైరెక్టర్ కొప్పల గొవిందరావు, బీసీ సెల్ అద్యక్షులు సట్టు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టి నాయకులు బొర్ర ప్రసాద్ కాంద్ర పిచ్చయ్య ,ఓర్సు వీరబద్రం, వల్లంకొండ రామరావు,ఒంగురి రమేశ్, బందెల నాగర్జున ,నారపోగు కొండలరావు, ముత్తినేని వెంకటేశ్వర్లు, నెల్లూరి రమేశ్, ఎల్లంపల్లి సతీశ్, అలస్యం శంకర్, ఎల్లంపల్లిసీతారామయ్య, వెచ్చ మంగసైదారాణి , వంకాయలపాటి గోపాలరావు గురిజాల జయ, గార్లపాటి కాంతరావు ,పడిశాల ప్రసాద్,కొండ గోపి,మద్దినేని వెంకటేశ్వర్లు , అనగాని రామరా వు, నన్నాక నాగెశ్వరావు, వంకాయలపటి లచ్చయ్య ,తన్నీరు వెంకటేశ్వరరావు, గ్రామ పెద్దలు,గ్రామ కాంగ్రెస్ పార్టి నాయకులు కార్యకర్తలు, పాల్గున్నరు.

## ఉమ్మడి జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు

# తెలిపిన మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. "శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి, మంచి నీతి జీవనానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో శ్రీరాముని జీవితం ఒక గొప్ప మార్గదర్శకమని శాంతి, సహనం, విశ్వాసం, కష్టనష్టాలను అధిగమించే స్థైర్యం వంటి విలువలను శ్రీరాముని జీవితం మనకు నేర్పుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ పర్వదినం ప్రజలందరికీ సంతోషం, ఆయురారోగ్యం, శాంతి, ఐశ్వర్యాలను అందించాలని ఆకాంక్షిస్తూ, రామ నామ స్మరణ మనల్ని ధర్మపథంలో నడిపించే శక్తిని ఇస్తుందన్నారు. "ప్రతి ఒక్కరికి న్యాయం, సమానత్వం కలిగే రామ రాజ్యం లాంటి పాలన అందాలని ఆయన ఆకాంక్షించారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామ నవమిని జరుపుకోవాలని, ప్రజలందరికీ ఈ పర్వదినం శుభ ఫలితాలను అందించాలని కోరుకుంటున్నాని నామ తెలిపారు.

## పెద్దమందడి నూతన ఎస్ఐని

# సన్మానించిన బిజెపి నాయకులు

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**



పెద్దమందడి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన శివ కుమార్ ను మండల బిజెపి నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎస్ఐ శివకుమార్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... శాంతి భద్రతల విషయంలో, విధులకు ఆటంకం కలిగించకుండా పోలీసు వారికి సహకరిస్తామని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని ఎస్ఐ శివకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముప్పురి చెన్నయ్య, ఉపా ధ్యక్షులు చిన్నగుంట రాములు, చెరువు రాములు, ప్రధాన కార్యదర్శి చుక్క మధు, దత్తాత్రేయ రెడ్డి, వెంకటేష్, బాలరాజ్, కరుణాకర్, కావలి ఆంజనే యులు, యాదగిరి, శంకర్ గౌడ్, రుక్మారెడ్డి, కావాలి అశోక్, కావలి తిరుపతయ్య, హనుమంతు నాయక్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం

**వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి**

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:**



శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల తో పాటు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధులు , సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు.షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకొస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో అణగారిన వర్గాల పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. త్వరలోనే ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ కులాల సమస్యలపై చర్చించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల పేరుతో భవనాల ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని చెప్పారు. అంతేకాకుండా వనపర్తిలో నిర్మించిన టౌన్ హాల్ కు కూడా అంబేద్కర్ పేరు పెట్టి ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారత తొలి ఉప ప్రధానిగా, రక్షణ శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా కీలక పాత్ర పోషించారని చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశించిన విధంగా ప్రతి ఒక్కరు వ్యక్తిగత సంస్కరణతో, మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. కేవలం చదువు ద్వారానే సమున్నత స్థాయికి ఎదగగలమని పేర్కొన్నారు. యువతకు ప్రస్తుతం ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం, స్టాండప్ ఇండియా, టీ ప్రైడ్ వంటి పథకాలతో స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం కల్పిస్తుందని చెప్పారు. వాటిని యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా త్వరలోనే జిల్లాలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సమావేశం నిర్వహిస్తామని కలెక్టర్ తెలియజేశారు. ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ సమాజంలో సమున్నత స్థాయికి ఎదగడమే మన లక్ష్యం ఉండాలని, అది మనం వ్యక్తిగతంగా మంచి ఆలోచనలతో ఉన్నప్పుడే సాధ్యమవుతుందని చెప్పారు. వ్యక్తిగత సంస్కరణతోనే సంఘసంస్కరణ సాధ్యమవుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ అనుకున్న లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకొని దాన్ని చేదించే దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. సమాజంలో అందరూ సోదరుల లాగా కలిసిమెలిసి పనిచేసి సమాజాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. పోలీసు శాఖకు జిల్లా కలెక్టర్, వనపర్తి ఎమ్మెల్యే నుంచి మంచి సహకారం లభిస్తుందని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాల సంరక్షణకు కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా జిల్లాలో అంటరానితనం, అణగారిన వర్గాల పట్ల వివక్షతను పారద్రోలేందుకు జిల్లా పోలీస్ శాఖ తరపున పకడ్బందీ చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో కలెక్టర్ సహకారంతో సాయుధ దల పోలీసు కార్యాలయాన్ని శుక్రవారం డిజిపి డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా ప్రారంభించుకున్నామని గుర్తు చేశారు. డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు. బాబూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు.ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ నాయకులు గంధం ఘట్టన్న, భోజరాజు, గంధం నాగరాజు, కోళ్ల వెంకటేష్, మేషక్, మీసాల రాము తదితరులు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృషిని, ఆయన త్యాగాలను స్మరించుకున్నారు. దేశ రాజకీయాలలో ఆయన పాత్రను తెలియజేశారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేయడమే కాకుండా, ఆయనకు భారతరత్న పురస్కారం ఇచ్చేందుకు కేంద్రానికి ప్రతిపాదించాలని కోరారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ కళాకారులు, ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ పాడిన పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు, షెడ్యూల్డ్ కులాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసుల్లోని నిందుతులకు బెయిల్ కోసం ఫోర్జరీ పత్రాలు సృష్టించిన నిందుతులు అరెస్ట్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

కీలకమైన జంట హత్య కేసులోని నిందుతులకు బెయిల్ ష్యూరిటీలను కోసం ఫోర్జరీ పత్రాలు సృష్టించిన నలుగురు నిందుతులను ఖమ్మం టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఇన్స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. నేలకొండపల్లి మండలంలో గత ఏడాది డిసెంబర్ నెలలో జరిగిన వృద్ధ దంపతుల హత్యల కేసులో అరెస్ట్ అయి జైల్లో వున్న నిందుతులకు బెయిల్ ఇప్పించేందుకు నేరపూరిత కుట్రలో భాగంగా ఉప్పలచలక పంచాయతీ సెక్రటరీ సంబంధించిన సంతకాన్ని అలాగే పంచాయతీ కార్యాలయం యొక్క ముద్రను ఫోర్జరీ చేసిన నకిలీ ఆస్తి వాల్యుయేషన్ ఫోర్జరీ ష్యూరిటీలను తయారు చేసి న్యాయస్థానం సమర్పించి తద్వారా గౌరవనీయ న్యాయస్థానాన్ని తప్పుదారి పట్టించారని తెలిపారు. జైల్లో వున్న నిందుతులతో పాటు నలుగురు నిందుతులైన భనోత్ భరత్ (వ్యవసాయం) నూనవత్ రవి (వ్యవసాయం) షేక్. లతీఫ్ (న్యాయవాది) పోట్లపల్లి సురేష్ (స్టాంపుల తయారీ) లను ఉప్పలచలక పంచాయతీ సెక్రటరీ వంకుడోత్ రవితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందుతులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

# దీర్ఘాయుష్మాన్ భవ: (వరల్డ్ హెల్త్ డే ఎప్రిల్ 7 -సందర్భంగా)

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**

ఆరోగ్యం లెక్కించలేని ఒక గొప్ప సంపద. దాని విలువ ఎప్పుడైతే రోగం బారిన పడతామో అప్పుడు తెలుస్తుంది. ప్రస్తుత కాల మాన పరిస్థితుల్లో మానవ జాతినికబళిస్తున్నవి- అసాంక్రామిక వ్యాధులు-అంటే షుగర్, బిపి, అధిక బరువు, కొలెస్టరాల్, థైరాయిడ్ , గుండెజబ్బులు కాన్సర్ వంటి దీర్ఘకాలిక జబ్బులు. వీటి వలన ఆరోగ్యపరంగా ఆర్థికంగా సగటు కుటుంబం కుదేలయి పోతున్నది. కొంత సానుకూలంశం ఏమిటంటే ఇలాంటి జబ్బులు చాలా వరకు నివారించదగినవి. దీర్ఘాయుష్షుతో ఆరోగ్యకర జీవితం గడపాలంటే...

1. పరిగడుపున షుగర్ వందలోపు ఉండాలి.
2. చెడు కొలెస్ట్రాల్ వందలోపు ఉండాలి.
3. డయస్టాలిక్ బిపి వందలోపు ఉండాలి
4. పొగత్రాగడం,మద్యపానం మానాలి
5. వ్యసనాల నుండి వ్యాపకాల వైపు మళ్ళాలి
6. మితాహారాన్ని తీసుకోవాలి. కొవ్వు పదార్థాలు తగ్గించి ఫైబర్ ఉన్న తాజా పళ్ళు, కూరగాయలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి
7. వైద్య పరీక్షలు నిర్ణీత సమయంలో చేయించుకోవాలి
8. అవసరమైన మందులు నిర్దేశిత మోతాదులో వైద్యుని సలహా మేరకు వాడాలి
9. వారానికి కనీసం 5 రోజులు రోజుకు 45 నిమిషాలు నడక సాధన చేయాలి
10. ధ్యానం, యోగ, మెడిటేషన్, పుస్తక పఠనం మొదలైన సృజనాత్మకమైన అభ్యసనాల్లోని ఆనందాన్ని ఆస్వాదించాలి.
11. సాటిజీవికి చేతనైన సాయం చేసే సంతృప్తిని అనుభవం చేసుకోవాలి
12. జీవితం పట్ల సమస్యల పట్ల వ్యక్తుల పట్ల పరిస్థితుల పట్ల వ్యాధుల పట్ల సానుకూల (పాజిటివ్) దృక్పథం అలవాటు చేసుకోవాలి



డా - ఏ వి గిరిసింహారావ్-
కవి రచయిత.సామాజిక వేత్త
ప్రజారవాణా సంస్థ , జోనల్ మెడికల్ ఆఫీసర్

# సెంట్రల్ వర్సిటీని ఫ్యూచర్ సిటీకి తరలింపు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

కంచ గచ్చిబౌలిలోని నాలుగు వందల ఎకరాలను వేలం వేయాలనుకున్న ప్రయత్నాలపై తీవ్ర ఆటంకాలు ఏర్పడుతూండటంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా ఆలోచిస్తోంది. వర్సిటీ స్థలాలు, కంచ గచ్చిబౌలి స్థలాల్లో జింకలు, నెమళ్లు వంటి వన్య ప్రాణాలు ఉన్నట్లుగా తేలడంతో ఆ భూముల అమ్మకంపై వెనక్కి తగ్గాలని భావిస్తున్నారు. ఇప్పటికే సుప్రీంకోర్టు సూచనలతో ఓ కమిటీని నియమించారు. భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు కూడా అందులో సభ్యులుగా ఉన్నారు. ఈ సంప్రదింపుల కమిటీ.. తన నివేదికను, పూర్తి సమాచారాన్ని కోర్టుకు సమర్పిస్తుంది. అయితే ఇప్పటి వరకూ జరిగిన పరిణామాలను బట్టి చూస్తే.. భూముల అమ్మకం అంత తేలిక కాదని అనుకోవచ్చు. అందుకే ప్లాన్ మార్చి.. అతి పెద్ద ఎకో పార్క్ ను నిర్మించాలని నిర్ణయించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.కంచ గచ్చిబౌలిలోని నాలుగు వందల ఎకరాలతో పాటు యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్‌కు చెందిన రెండు వేల ఎకరాల్లో వన్య ప్రాణులు ఉన్నాయి. నెమ్మళ్లు, జింకలు ఆవాసంగా మార్చుకున్నాయని వీడియోలు వెలుగులోకి వచ్చాయి. విద్యార్థులు కూడా యూనివర్శిటీలోకి జింకలు వస్తున్నాయని చెబుతున్నారు. యూనివర్శిటీ ఏర్పాటు చేసినప్పుడు వేల ఎకరాలను కేటాయించారు. అప్పట్లో అదంతా నిర్మానుష్యమైన ప్రాంతం. కానీ గత మూడు దశాబ్దాల్లో ఆ ప్రాంతం అంతా ఊహించని రీతిలో అభివృద్ధి చెందింది. చుట్టూ కాంక్రీట్ అరణ్యం నిర్మితమయింది. సెంట్రల్ వర్శిటీని అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీకి తరలించాలని ప్రభుత్వం ప్రాథమికంగా ఓ అంచనాకు వచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. అక్కడ వంద ఎకరాలను కేటాయించాలని అనుకుంటున్నారు. సెంట్రల్ వర్శిటీని ఇక్కడి నుంచి తరలించడం వ్యయప్రయాసలతో కూడుకున్నదే అయినా లంగ్ స్పేస్ కోసం.. ఎకో పార్క్ కోసం ఆ మాత్రం ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భావిస్తున్నారు. ఫ్యూచర్ సిటీలో వంద ఎకరాలను సెంట్రల్ వర్శిటీకి కేటాయించి.. భవనాల నిర్మాణం కోసం రూ. వెయ్యి కోట్లు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. సెంట్రల్ వర్శిటీని తరలించి.. కంచె గచ్చిబౌలి భూముల్ని కూడా కలిపేసి అతి పెద్ద ఎకోపార్క్ నిర్మిస్తే పట్టణాల్లో ఉన్న వాటిల్లో అది ప్రపంచం లోనే అతి పెద్ద ఎకో పార్క్ అవుతుందన్న అభిప్రాయం ఉంది. టూరిజం డెస్టినేషన్ అవుతుందని ..ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. అన్ని రకాల జంతు, జీవ జాతులకు ప్రత్యేకంగా ఇందులో పార్కులను ఏర్పాటు చేయవచ్చని భావిస్తున్నారు. ఈ ప్రతిపాదనలను ప్రజల ముందు ఉంచాలని భావిస్తున్నారు. ప్రజల్లో చర్చ పెట్టి వారి నుంచి సానుకూలత వస్తే ముందడుగు వేసే అవకాశాలు ఉన్నాయి.



## స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త రాజకీయవేత్త బాబూ

# జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడు

**- డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు**

**కూకట్‌పలి, తెలంగాణ ముచ్చట్లు :**

స్వతంత్ర సమర యోధుడు బాబు జగ్జీవన్ రామ్117వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షాపుల్లర్స్ కాలనీలో మహనీయునికి పూలమాల వేసి నివాళులు అర్పించిన డివిజన్ మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగారావు మాట్లాడుతూ జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త రాజకీయవేత్త అని బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చి అతను బాబూజీగా ప్రసిద్ధుడయ్యాడని భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారని 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడనీ ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని తెలిపారు. ఈ కార్యక్రమానికి డివిజన్లోని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, బాబు, యశ్వంత్, ప్రవీణ్, విక్రం, బాబు, మురళి, రాజేందర్, రామచందర్, బాబురావు, సోమయ్య, కె.వి. రావు, జై, కిరణ్, వెంకట్, రాములు, రాజు, రవీందర్, హరీష్, వినయ్, నవీన్, రవి, వెంకటేష్, మురళి, శానప్ప, మోహన్ చారి, రామ్మూర్తి, మాధవి రెడ్డి, శైలజ, అనురాధ, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# కుల రహిత సమాజం కోసం పోరాడిన మహానుభావుడు బాబు జగ్జీవన్



**- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, తెలంగాణ ముచ్చట్లు :**

కూకట్ పల్లి నియోజకవర్గం నియోజకవర్గం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ నరసాపూర్ క్రాస్ రోడ్ లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం పోరాడిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియచెప్పే బాధ్యత మనందరికీ ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, ముద్దం నరసింహ యాదవ్, మందాడి శ్రీనివాస్ రావు, నియోజక వర్గం నాయకులు, మహిళలు నాయకులు మరియు దళిత సంఘము సభ్యులు పాల్గొన్నారు.

# కబాబు జగ్జీవన్ రామ్ మహనీయుడు



**కూకట్ పల్లి తెలంగాణ ముచ్చట్లు :**

మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్‌పల్లి నియోజకవర్గం లోలికూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంరం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాల వేసి జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని ఇండో పాక్ యుద్ధంలో ఆయన భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి. సంజీవరావు, మేకల మే కల్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర కుమార్, దేవ సహాయం, రేష్మ, సరోజ, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**- ముఖ్య అతిథిగా హాజరైన పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ**

**కూకట్ పల్లి తెలంగాణముచ్చట్లు :**



శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ షాలోతో కలసి సన్మానం చేసి కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ చంద్రకాంత్, సంజీవరెడ్డి, కార్పొరేటర్ రోజా దేవి, గొట్టుముక్కల భాస్కరరావు, గొట్టుముక్కుల పాండురంగారావు, గొట్టుముక్కుల దేశాలు, ఆర్ కార్తీక్ రావు, కురుమూర్తి స్వామి, మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు రామచంద్ర రావు జి నర్సింగరావు, డాక్టర్ వంశీ, తాండవ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, భగవాన్, శ్రీధర్, సూర్యనారాయణ, సుధాకర్, జి ప్రసాద్, వెంకట్ రాజ్, పురుషోత్తం, కిషోర్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, మూర్తి, గ్రానైట్ సూర్యనారాయణ, కిషోర్, నాయకులకు కమిటీ సభ్యులు కాలనీవాసులు మహిళ సోదరీమణులకు నా మిత్రులకు పత్రిక సోదరులకు నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరున జె. పురేందర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మెపా హనుమకొండ జిల్లా కమిటీ ఎన్నిక



**- రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న ముఖ్యఅతిథిగా పాల్గొన్న వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్**

**హనుమకొండ, తెలంగాణముచ్చట్లు :**

ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కమిటీని శనివారం ఎన్నుకున్నారు. మెపా రాష్ట్ర నాయకుడు పులి ప్రభాకర్ ముదిరాజ్ అధ్యక్షతన హనుమకొండలో నిర్వహించిన సమావేశంలో కమిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. వివిధ సామాజిక కార్యక్రమాలతో మెపా రాష్ట్రవ్యాప్తంగా దూసుకెళుతుందని పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ముదిరాజ్ కుల బంధువులందరికీ పరస్పర సహకారమే పరమావధిగా మెపా ముందుకు వెళ్తుందని అన్నారు. పార్టీలకు సంఘాలకు అతీతంగా ప్రతి ఒక్క ముదిరాజ్ బిడ్డ మెపాలో సభ్యులేనని ఈ సందర్భంగా దేవేందర్ పేర్కొన్నారు. అనంతరం పులి ప్రభాకర్ ముదిరాజ్, బైరి సోమయ్య ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజులు ఐక్యంగా హక్కులు సాధించుకోవాలని అన్నారు. ముదిరాజ్ బిడ్డల కోసం పనిచేస్తున్న మెపాతో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. ముదిరాజ్ విద్యార్థులకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. మెపా రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లోని ముదిరాజ్ యువత ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందించుకొని జీవితంలో స్థిరపడాలని అన్నారు.

**కమిటీ ఎన్నిక**

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా బి పులి రాజేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బి. అమ్మగారి శ్యామ్ సుందర్, గౌరవ అధ్యక్షులు బిపులి సదానందం, ఉపాధ్యక్షులు: సిద్ద సుమన్, గోనెలా విజేందర్, మట్టెపల్లి సాంబయ్య, కార్యదర్శిలు వాసు శ్రీను, రోకుల సందీప్, కేశబోయిన కోటేశ్వరరావు, కోశాధికారి మట్టేపల్లి రణధీర్, కార్యవర్గ సభ్యులు, కట్ల విజయ్, ఉడుత బోయిన క్రాంతికుమార్ ముదిరాజ్‌లని ఎన్నుకున్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులకు పులి దేవేందర్ ముదిరాజ్ రాష్ట్ర కమిటీ చేతుల మీదుగా.. నియామక పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు, రాష్ట్ర కార్యదర్శిలు సింగారపు రామకృష్ణ, నీరటి రాజు, బోనాల రమేష్, బరిగేల భాస్కర్, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ల రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి ప్రభాకర్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బైరి సోమయ్య, ఈరబోయిన వినోద్, బోద రంజిత్, పులి మహేష్, సంతోష్ కుమార్, భాను ప్రకాష్, ఐలయ్య, దుర్గేష్, పులి శ్రీనివాస్, అనిల్ కుమార్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా పోస్టర్ విడుదల చేసిన మంత్రి సురేఖ

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**



తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రిగా తాను ప్రత్యేక చొరవ తీసుకొని ఏప్రిల్ 11న వరంగల్ జిల్లా నిరుద్యోగ యువతీ, యువకులకు టాస్క్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్న మెగా జాబ్ మేళా పోస్టరును స్థానిక కలెక్టర్ సత్య శారదా... వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితర నాయకులతో మంత్రి కొండా సురేఖ శనివారం రీలీజు చేశారు. జిల్లాలో నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సురేఖ సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టరును విడుదల చేస్తూ మంత్రి మీడియాతో మాట్లాడారు. వరంగల్ జిల్లా యువతీ యువకులందరూ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని, తమ పేరును నమోదు చేసుకొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా కోరారు. నిర్వాహకులు విడుదల చేసిన పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఎన్ రోల్ చేసుకోని ఈ అవకాశాన్ని సద్విని యోగ పరచుకోవాలన్నారు. ఏప్రిల్ 11వ తేదీన ఉదయం 9:30 గంటల నుండి ప్రారంభం అవుతుందని మంత్రి గుర్తు చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్య నిపుణులను నియమించాలి

**బెల్లంపల్లి,తెలంగాణముచ్చట్లు :**



బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో పలు సమస్యలను పరిష్కరించి సరైన వైద్య నిపుణులను నియమించాలని శనివారం ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ కిరణ్ కుమారికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఉందని పేరుకే 100 పడకల ఆసుపత్రి అని తెలంగాణ వైద్య విధాన పరిషత్ దీనిని వంద పడకల ఆసుపత్రిగా గుర్తించలేదని 30 పడకల ఆసుపత్రికి పరిమితమైందని అన్నారు. బడ్జెట్ విషయంలోనూ అదే విధంగా ఉందని, స్పెషలిస్టు డాక్టర్లు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, జనరల్ ఫిజీషియన్ కూడా లేరని, సరైన డాక్టర్లు, వైద్య పరికరాలు లేక జబ్బులతో వచ్చిన రోగులను మంచిర్యాలకు పంపిస్తున్నారని పేర్కొన్నారు. పలుమార్లు సమస్యలను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఈ 30 పడకల ఆసుపత్రిగా కొనసాగుతున్న ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చేలా చర్యలు తీసుకొని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, తేజ తదితరులు పాల్గొన్నారు,

# జులైవాడ జంక్షన్ లో డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




**హనుమకొండ తెలంగాణ ముచ్చట్లు :**

జులైవాడ 50వ డివిజన్‌లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విజయ్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త అని స్వాతంత్ర సమరయోధుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోటేశ్వర్ ఇతర నాయకులు పాల్గొన్నారు

# గొప్ప సంఘ సంస్కర్త : ఎమ్మెల్యే నాయిని



**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** భారత దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్. నాగరాజు, ఏం.ఎల్.సి బసవరాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్ బాబు జగ్జీవన్ రాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. రాజకీయవేత్త. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడు జవహర్‌లాల్ నెహ్రూ తాత్కాలిక ప్రభుత్వంలో అతి పిన్న వయస్కుడైన మంత్రిగా బాధ్యతలు చేపట్టాడు. భారతదేశపు మొట్టమొదటి క్యాబినెట్ లో కార్మిక శాఖా మంత్రిగా, భారత రాజ్యాంగ పరిషత్ సభ్యుడిగా పనిచేసారు.దేశంలో ఎన్నో చట్టాలను ప్రవేశపెట్టిన ఘనత బాబు జగ్జీవన్ రాం కె దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు, మున్సిపల్ కార్పోరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ మామిండ్ల రాజు, నేషనల్ డాక్టర్ పులి అనిల్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, ఎం. విజయ్ కుమార్, బండారి జనార్ధన్, హన్మకొండ రాజేందర్, మహమ్మద్ జాఫర్, మాడిశెట్టి సతీష్, ఎస్. కుమార్ యాదవ్, మహమ్మద్ నసీర్, మాడిశెట్టి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శంగా తీసుకోవాలి: ఎమ్మెల్యే గండ్ర

**భూపాలపల్లి తెలంగాణ ముచ్చట్లు :** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఎస్సి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన డా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పాల్గొని బాబు జగజ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ చిట్ట చివరి పేద కుటుంబం వరకు సంక్షేమ పథకాలు చేరేవిధంగా అధికారులు పని చేసినప్పుడే మహనీయుల ఆశ యాలను సాధించిన వారమవుతామని తెలిపారు. విద్యనభ్యసించడం వల్ల ప్రజల జీవితాలలో స్పష్టమైన మార్పు వస్తుందనడానికి డా బాబు జగ్జీవన్ రామ్ జీవితం నిదర్శ నమని అన్నారు. నేటితరం యువతకు బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని యువత ఆయన బాటలో పయనించి మన జిల్లాకు, రాష్ట్రానికి తద్వారా దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం కోసం చేసిన కృషి ఎనలేనిదని తెలిపారు. ఆయన ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిదని అన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, డీఈఓ రాజేందర్, డిఎస్పీ సంపత్ రావు, వివిధ కులసంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివక్షను జయించిన మహనీయుడు

**పరకాల తెలంగాణముచ్చట్లు :**

వివక్షను జయించిన మహనీయుడు భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాబు జగ్జీవన్ రావ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ జాతిపిత బాటలో పయనించి అంటరాని వారి శ్రేయస్సుకు జీవితాన్ని అంకితం చేసిన దళితుల సింహ స్వప్నం బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంద నాగరాజు, కార్యదర్శి పబ్బ శ్రీనివాస్, సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి, దుబాసి వెంకటస్వామి, బొచ్చు చందర్, చిన్నల గొణాట్, మడికొండ సంపత్ కుమార్, మడికొండ శ్రీనివాస్, నల్లెల్ల అనిల్, దుప్పటి సాంబశివుడు, బండారి కృష్ణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్, సతీష్, నాని, మంద శ్యామ్, బొచ్చు కోమల, రాఘవ, వినయ్, రమేష్, రాజేష్, రాహుల్, కుమార్ పాల్గొన్నారు.

# మహెూన్నత వ్యక్తి జగ్జీవన్ రాం: బీజేపీ



**వరంగల్ తెలంగాణముచ్చట్లు :** బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని డివిజన్ అధ్యక్షులు జన్ను సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్ దేశాయి పెట్‌లో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మహెూన్నత వ్యక్తిత్వం కలిగినవారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, బిజెపి జిల్లా కార్యదర్శి గోకే వెంకటేష్, దేశాయిపేట మండల అధ్యక్షులు విప్ప సుధాకర్, కౌన్సిల్ మెంబర్ గుండా ప్రభాకర్ గుప్తా, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మైదాం వీరస్వామి, బిజెపి నాయకులు కొంతం సంగీత్, మల్లికార్జున్, సమ్మెట శ్రీనాథ్, గొలుసుల సదానందం, రాజు, దేవేందర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రాం

**జయంతి వేడుకల్లో వక్తలు**
**ఘనంగా జయంతి వేడుకలు**

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** అణగారిన వర్గాల నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగిన మహెూన్నత నేత, బాబు జగ్జీవన్ రామ్ అని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మాజీ చీఫ్ విప్, బీఆర్ ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమాన్ని బాలసముద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ హాజరై బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. అతి చిన్న వయసులో కేంద్ర మంత్రిగా అయ్యారని దేశ ప్రజలకు ఉప ప్రధానిగా సైతం సేవలందించారని వివరించారు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారని తెలిపారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని కొనియాడారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ సుధీర్ బాబు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ తాళ్లపెల్లి జనార్ధన్ గౌడ్, నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ ఇంతల యాదగిరి, నాయకులు సల్వాజీ రవీందర్ రావు, నయీమొద్దీన్, సదాంత్, ఖలీల్, మహేందర్, కేశవరెడ్డి, వీరస్వామి, రఘు, రాజ్ కుమార్, యాకుబ్, అశోక్, దశరథం, ప్రదీప్, దేవమ్మ, రామ్మూర్తి, రాకేష్, ప్రశాంత్, అనిల్, సృజన్, చందర్, దువ్వ కనకరాజు, మహమూద్, శంకర్, శ్రీధర్, కోటేశ్వర్, వీపీ రెడ్డి, వేణు, పాల్గొన్నారు.

**ధర్మసాగర్‌లో..**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ జాతీయ పోలిట్ బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ కమిటీ హాల్ సమీపంలోని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయ కులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చిన్నకోడూర్‌లో..**

**చిన్నకోడూర్:** డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్బంగా చిన్నకోడూరు మండల కేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, మండల మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర, మండల మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఇట్ట బోయిన శ్రీనివాస్, రాజిరెడ్డి అరుంధతి సంఘం సభ్యులు, ఏసు కనకయ్య, మన్నె ఆనంద్, బబ్బురు గణేష్ ,మన్నె రాములు,కొలను చంద్రయ్య,బబ్బురు కనకయ్య,బాలకృష్ణ,రమేష్,రాజు పాల్గొన్నారు.

**కూకట్‌పల్లిలో..**

**కూకట్‌పల్లి:** మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని కూకట్ పల్లి నియోజకవర్గంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళు లర్పించారు.కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి. సంజీవరావు, మేకల మేకల్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర కుమార్, దేవ సహాయం, రేష్మ, సరోజ, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో..**

కూకట్‌పల్లి నియోజకవర్గంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బాలానగర్ నరసాపూర్ క్రాస్ రోడ్‌లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, ముద్దం నరసింహ యాదవ్, మందాడి శ్రీనివాస్ రావు,పాల్గొన్నారు.

**రాయపర్తిలో..**

**రాయపర్తి:** స్వాతంత్ర సమరయోధుడిగా,సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన వ్యక్తి మాజీ తొలి ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని వరంగల్ జిల్లా రాయపర్తి ఎస్సై కొంగ శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావ్ శాశ్వత విగ్రహాల కమిటీ అధ్యక్షులు దళిత రత్న అయిత మల్లేష్ ఆధ్వర్యంలో దేశ తొలి మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఎస్సై శ్రావణ్ కుమార్, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో రెవిన్యూ అధికారి కొయ్యాడ చంద్రమోహన్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ కో కన్వీనర్ రాజయ్య పాల్గొన్నారు.



హన్మకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో..



ధర్మసాగర్‌లో..



చిన్నకోడూర్‌లో..



కూకట్‌పల్లిలో..



కూకట్‌పల్లిలో ఎమ్మెల్యే కృష్ణారావు ఆధ్వర్యంలో..



రాయపర్తిలో..



**ఎల్కతుర్తిలో..**

**ఎల్కతుర్తి:** మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఎల్కతుర్తి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి.మాజి మండల అధ్యక్షులు సుకిన సంతాజి కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరమల్ల రంజిత్ రెడ్డి సిలం అనిల్ కుమార్ తంగళ్ళపల్లి రమేష్ డి శ్రీధర్ రావు డాక్టర్ రమేష్ బచ్చు బాబురావు వంశీ పాక రమేష్ గోడిశాల రాజయ్య గౌడ్ మంద సుమన్ గౌడుమాటూరి రమేష్ గడిపి నాగరాజు బందెల రాజేందర్ లోకినిలచ్చమ్మ మాచర్ల సులోచన ఎం వనజలు ఘన నివాళి అర్పించారు.

**శాయంపేటలో..**

**శాయంపేట:** దళిత బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారపల్లి రవీందర్, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, కట్టయ్య, మార్కండేయ, మస్క కుమారస్వామి, వలపదాసు రాము, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU తెలుగు దిన పత్రిక

# ఎక్సైజ్ దాడులు.. ఐదుగురు అరెస్ట్



**గీసుగొండ తెలంగాణముచ్చట్లు :** ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు గుడుంబా నిర్మూలన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మండలంలోని గీసుగొండ, మనుగొండ, ఎలుకుర్తి గ్రామాలలో దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ తాతాజీ తెలిపారు. గీసుకొండ, ఎలుకుర్తి, మనుగొండ గ్రామాలకు చెందిన పోలేపాక సబిత, కోట స్రవంతి, బొడిగే దేవేంద్ర, బొల్లు సాంబ లక్ష్మి, ఎంబడి మల్లమ్మలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 25 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై జ్యోతి, సిబ్బంది లక్ష్మణ చారి, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ చరిత్రలో నిలిచిపోతారు: ఎమ్మెల్యే కడియం

**జఫర్‌గఢ్, తెలంగాణ ముచ్చట్లు :** పేద ప్రజల కడుపు నింపే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. జఫర్‌గడ్ మండలం రఘునాథపల్లి, కునూరు, కొనాయిచలం, జఫర్‌గడ్, తీగారం గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేద ప్రజల ప్రభుత్వం అని తెలిపారు. రాష్ట్రంలో పేదవాళ్ళు, పెద్దవాళ్ళు అనే తేడా లేకుండా అందరూ ఒకే రకమైన బియ్యం తినాలి అనే ఆలోచనతో దేశ చరిత్రలోనే చరిత్రత్మకమైన నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అభివర్ణించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు తీసుకువస్తూ తెల్ల రేషన్ కార్డు దారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ పథకానికి శ్రీకారం చుట్టారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం 90లక్షల రేషన్ కార్డులు ఉండగా 2కోట్ల 81లక్షల 50వేల మంది లబ్ధిదారులు ఉన్నారని, ఇప్పుడు కొత్తగా వచ్చిన దరఖాస్తుల ద్వారా మరో 10లక్షల కొత్త రేషన్ కార్డులు మంజూరు కానున్నాయని మొతంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మందికి లబ్ది చేకూరానుందని తెలిపారు. మొత్తం బియ్యం పంపిణీకి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని



అందులో రాష్ట్ర ప్రభుత్వ వాటా 8వేల కోట్లు అయితే కేంద్ర ప్రభుత్వ వాటా 5500కోట్లు అని తెలిపారు. నియోజకవర్గంలో గత పాలకులు అవినీతి, అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారని ఆరోపించారు. పదవులు అమ్ముకున్నారు, పనులు అమ్ముకున్నారు, పథకాలు అమ్ముకున్నారని, వారికీ తెల్లారిలేస్తే తాగుడు, తినుడు, ఎగురుడు, దునుకుడే పనిగా పెట్టుకున్నారని ఏద్దేవా చేశారు. ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌ను సందర్శించనున్న అందాల తారలు



**బ్యూరో చీఫ్, తెలంగాణముచ్చట్లు :** ప్రపంచ సుందరీమణుల పోటీలు ఇండియాలోని తెలంగాణ స్టేట్ 72వ మిస్ వరల్డ్ పోటీలు- 2025 ను తెలంగాణ రాష్ట్రం హోస్ట్ చేస్తుంది. అందులో భాగంగా తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించబడతాయి. మే 6వ తేదీన ప్రపంచంలోని 144 దేశాలకు చెందిన సుందరీమణులు ప్రపంచంలోని వివిధ దేశాల నుండి ఆ దేశం తరఫున అందాల పోటీలో పాల్గొనడానికి తెలంగాణకు రానున్నారు. మే 6, 7వ తేదీల్లో అన్ని దేశాల వారు చేరుకుంటారు అప్పటినుండి మే 31 వరకు తెలంగాణలోనే ఈ పోటీలు వివిధ సందర్భాల్లో అన్ని కార్యక్రమాలు ముగించుకొని ఫైనల్‌గా మిస్ వరల్డ్ ని ఎంపిక చేస్తారు. ఈ 144 దేశాల నుండి సుందరీ మణులు మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనే ఐదు బృందాలుగా విభజించి నాగార్జున సాగర్, బుద్ధ వనం, వరంగల్ రామప్ప టెంపుల్, యాదగిరిగుట్ట, వివిధ ప్రదే శాలను ఆయా ఖండాల వారిగా సందర్శించే విధంగా ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం హనుమకొండలోని హరిత కాకతీయ హోటల్‌లో రాష్ట్ర పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి , జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. మిస్ వరల్డ్ పోటీలో పాల్గొనే సుందరీమణులు వరంగల్ పర్యటనలో భాగంగా సందర్శించే కాళోజీ కళాక్షేత్రం వద్ద చేయాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఇతర అంశాల పై కలెక్టర్, అధికారులతో రాష్ట్ర పర్యాటక శాఖ మేనేజింగ్ డైరెక్టర్, ఐపీఎస్ అధికారి ప్రకాష్ రెడ్డి చర్చించారు. మిస్ వరల్డ్ పోటీలో పాల్గొననున్న దాదాపు 30 మంది మన వరంగల్‌ను సందర్శించనున్నారు. ప్రోగ్రాం ఏ విధంగా ఉండాలి, ఎలా రిసీవ్ చేసు కోవాలి అని మిగతా అన్ని డిపార్ట్మెంట్స్ కోఆర్డినేట్ చేయవలసిందిగా కలెక్టర్ ప్రావిణ్య కోరారు. అదేవిధంగా జిల్లా లోని వివిధ ప్రాంతాల

## ఏర్పాట్లపై అధికారుల సమీక్షా

ను సందర్శించే క్రమంలో పర్యటన ఏ విధమైన అరేంజ్మెంట్స్ చేయాలో కన్సల్టెంట్ ద్వారా అన్ని క్షుణ్ణంగా పరిశీలించి కూడా అధికారులతో పర్యాటక శాఖ ఎండి ప్రకాష్ రెడ్డి చర్చించి కాళోజికి కళాక్షేత్రాన్ని సందర్శించారు. మే 14వ తేదీన వరంగల్ కి ఉదయం 11:30 గంటలకి హరిత కాకతీయ హోటల్ చేరుకుంటారని, హోటల్ నుండి కాళోజీ కళాక్షేత్రం సందర్శించి అక్కడే విద్యార్థులతో సమావేశామవుతారు. బతుకమ్మలతో స్వాగతం పలికి అక్కడి కార్యక్రమాన్ని ముగించుకొని తిరిగి హరిత కాకతీయ కు చేరుకుంటారు. లంచ్ తర్వాత రామప్పకు ప్రయాణం అవుతారు. రామప్పలో టెంపుల్లో దాదాపు రెండు గంటల ప్రోగ్రాం ఉంటుంది. ఆ తర్వాత రామప్ప నుండి డైరెక్ట్‌గా హైదరాబాద్కు చేరుకుంటారు ఈ ప్రోగ్రామ్ని సజావుగా ఎలా నిర్వహించాలని అనే అంశం పైన హనుమకొండ హరిత కాకతీయలో టూరిజం ఎండీ ప్రకాష్ రెడ్డి అధికారులతో సమావేశం అయినారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, విశ్రాంత ప్రొఫెసర్ పాండురంగ రావు, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**నర్సంపేట,తెలంగాణ ముచ్చట్లు :** అకాల వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయల పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈరోజు స్థానిక నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగిన అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే తీరా చేతికి పంటలు వచ్చే దశలో అకాల వర్షాలు తీరని నష్టాన్ని చేకూర్చాయని రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న వరి మిర్చి మామిడి అరటి తదితర పంటలు నేలమట్టమై 10 లక్షల ఎకరాలలో తీవ్రమైన నష్టం వాటిల్లిందని దాంతో రైతాంగం తీరని ఆవేదనతో ఆందోళనలో ఉన్నారని ఇలాంటి పరిస్థితులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో పంట చేనులను పరిశీలించి బాధిత రైతాంగానికి భరోసా కల్పించి ఎకరాకు కనీసం 50వేల రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అలాగే మొక్కజొన్నలను వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి కుంటి సాకులు లేకుండా భేషరత్తుగా కొనుగోలు చేయాలని కోరారు. ఈ క్రమంలో రైతు సంఘం కార్యకర్తలు ఎక్కడికి అక్కడ రైతులకు అండగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఈనెల 7 8 తేదీల్లో జలంధర్ లో ఏఐకేఎఫ్ జాతీయ సమావేశాలు జాతీయస్థాయిలో రైతాంగ ఉద్యమాలను మరింత బలోపేతం చేయడానికి అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జాతీయ సమావేశాలు ఈనెల 7 8 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ లో జరగనున్నాయని ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దారపు రమేష్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వరికుప్పల వెంకన్న గిరిజన రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ వి తుకారాం నాయక్ హాజరవుతారని తెలిపారు.

# ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి




**హన్మకొండ, తెలంగాణముచ్చట్లు :** దండకారణ్యంలో ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని ఈనెల 8న హైదరాబాదులో జరుగు ప్రజా ధర్నాను జయప్రదం చేయాలని కాళోజి సెంటర్లో న్యూ డెమోక్రసీ నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట దండకారణ్యంలో ఆదివాసి ప్రజలపై కేంద్ర రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు చేస్తున్న హత్యాకాండను నిలిపివేయాలని డిమాండ్ చేశారు . ఆదివాసీ ప్రజలు జల్ జంగిల్ జమీన్ ఇజ్జత్ అమరా హై అంటూ అడవిని అడవిలోని సహజ సంపద ,ఖనిజ సంపద వనరులను కాపాడుకునేందుకు పోరాడుతున్న ఆదివాసీ సంఘాలను నిషేధించి ఆ సంఘ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడుతున్నారని ఆరోపించారు. ఆదివాసి గిరిజన ప్రజల హక్కుల రక్షణ కోసం రాజ్యాంగంలోని ఐదు ఆరు షెడ్యూల్లో ఉన్న చట్టాలను మోడీ అమిత్ షాల ప్రభుత్వం కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నదనీ విమర్శించారు. ప్రత్యేకించి చత్తీస్ గడ్ రాష్ట్రంలో ఆదివాసుల మీద పెద్ద ఎత్తున అణచివేత, నిర్బంధము, జాతిహననాన్ని కొనసాగిస్తున్నదని కేవలం సామ్రాజ్యవాద బహుళ జాతి సంస్థలకు ,దళారీ నిరంకుశ కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టేందుకే అని అన్నారు గత ఏడాది జనవరి నెల ప్రారంభం నుండి నేటి వరకు, 400 లకు పైగా మంది ఆదివాసులను అలాగే మావోయిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను ఎన్కౌంటర్ల పేరుతో చంపేస్తున్నాయని వారు విమర్శించారు. కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు గంగుల దయాకర్ ఎలకంటి రాజేందర్ పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ మహేష్‌అనిల్ రాజేష్ శ్రీను మురళి పాల్గొన్నారు.

## ములుగులో ఘనంగా

# జగ్జీవన్ రామ్ జయంతి

**ములుగు, తెలంగాణముచ్చట్లు :**

డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ మాజీ ఉప ప్రధాని 118 వ జయంతి ఉత్సవాలు ములుగు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ములుగు జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ రావు గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ హాజరై డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ చదువుకునే రోజులలోనే బాల్య వయసులో ఎన్నో అవమానాలు అన్నచివేతకు గురైనరని అన్నారు అతి చిన్న వయసులోనే జవహర్లాల్ ప్రధానమంత్రి ఆయంలో కేంద్ర మంత్రిగా పని చేసినారు చిన్న వయసులో 27వ సంవత్సరంలోనే పార్లమెంట్ గా ఎన్నికైనారు దాదాపుగా 50 సంవత్సరాలుగా రాజకీయ జీవితం గడిపినారు ఓటమి అనే విషయము బాబు జగ్జీవన్ రావు కు తెలియదు అని ముంజాల అన్నారు దేశ ప్రధాని అయ్యే సమయంలో అప్పుడు ఉన్న రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి బల నిరూపణకు అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వాన్ని రద్దుచేసి ఎన్నికలకు అవకాశం ఇచ్చినారని అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**ములుగు,తెలంగాణ ముచ్చట్లు :**

ములుగు జిల్లా జంగాలపల్లి క్రాస్ రోడ్‌కి చెందిన ఎమ్డీ. నస్రత్‌కి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న టీమ్ ములుగు జిల్లా ఇంఛార్జీ అచ్చునూరి కిషన్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న'చే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మల్లన్న చేతుల మీదుగా నస్రత్ కూమారుడు ఎమ్డీ హైమద్ పాషాకు అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ పేదవర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొంత భరోసాగా ఉంటుందని అన్నారు. బాధితులు ఎవరు ఉన్న ముఖ్యమంత్రి సహాయనిధి'ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేేయను : అన్నామలై

**చెన్నై, తెలంగాణ ముచ్చట్లు :**

తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటునట్టు అన్నామలై ప్రకటన చేశారు. మరోసారి తాను అధ్యక్ష పదవి రేసులో ఉండబోనని ప్రకటించారు. అందరితో చర్చించి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంటారని అన్నారు. తమిళనాడు బీజేపీలో చాలామంది సమర్థులపై నేతలు ఉన్నారని అన్నారు. గత కొంతకాలంగా అన్నామలైని బీజేపీ అధ్యక్ష పదవి నుంచి హైకమాండ్ తొలగిస్తుందని ప్రచారం జరుగుతోంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ సిద్ధమవుతోంది. అన్నాడీఎంకేతో పొత్తు కోసమేయ అన్నామలైని పార్టీ అధ్యక్ష పదవి నుంచి మారుస్తునట్టు ప్రచారం జరుగుతోంది. రెండు పార్టీల మధ్య పొత్తుకు అన్నామలై ఆటంకంగా మారారన్న వార్తలు వచ్చాయి. దీంతో తాను అధ్యక్ష పదవి నుంచి తప్పుకునేందుకు రెడీగా ఉన్నట్టు అన్నామలై పార్టీ హైకమాండ్‌కు సమాచారం ఇచ్చారు.ఢిల్లీలో అమిత్‌షాతో అన్నాడీఎంకే నేత పళనిస్వామి భేటీ తరువాత తమిళనాడులో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. బీజేపీకి అన్నాడీఎంకే దగ్గరవుతున్న సంకేతాలు స్పష్టంగా వచ్చాయి. అయితే పళనిస్వామి, అన్నామలై ఇద్దరు కూడా గౌండర్ సామాజిక వర్గానికి చెందిన వాళ్లే? దీంతో సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని అన్నామలై స్థానంలో కొత్త నేతను నియమించాలన్న ఆలోచన బీజేపీ హైకమాండ్‌కు వచ్చింది. ఇద్దరు కూడా కొంగు నాడు ప్రాంతంలో పట్టున్న నేతలే.. కాకపోతే పళనిస్వామి ఎన్డీఏ కూటమి సీఎం అభ్యర్థిగా త్వరలో ప్రకటించే అవకాశాలున్నాయి.అన్నామలై తీరుతోనే 2023లో ఎన్డీఏ కూటమికి అన్నాడీఎంకే దూరమయ్యింది. దివంగత మాజీ సీఎం జయలలితపై అన్నామలై అనుచిత వ్యాఖ్యలు చేశారని అప్పట్లో భారీ ఆందోళన చేపట్టారు అన్నాడీఎంకే కార్యకర్తలు. అందుకే తమిళనాడు బీజేపీ అధ్యక్ష పదవి నుంచి అన్నామలైని తొలగిస్తున్నారన్న వార్తలు వస్తున్నాయి.

## దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ,

# ఎన్డీయే సుపరిపాలన ప్రభ వెలుగుతోంది

**- బీజేపీ తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి**

**- వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయాలు సాధించింది.**

**హైదరాబాద్ తెలంగాణముచ్చట్లు :**

దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ, ఎన్డీయే సుపరిపాలన ప్రభ వెలుగుతోందని బీజేపీ తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ రాస్ట్రా కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయాలు సాధించింది.మోదీ గారి నాయకత్వంపై ప్రజల్లో ఆకర్షణ పెరుగుతుండటంతో, ఆయనపై ప్రజాదరణను తగ్గించేందుకు కొన్ని ప్రతిపక్ష పార్టీలు 'ఉత్తర?దక్షిణ' అనే తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. కర్ణాటకలో ఎప్పుడెన్నికలు వచ్చినా బీజేపీ గెలుస్తోంది. తమిళనాడులో రాజకీయ సమీకరణాలు మారబోతున్నాయి డీఎంకేను ఓడించాలనే లక్ష్యంతో తమిళ ప్రజలు ఏకమవుతున్నారన్నారు. డీఎంకే పార్టీ కాంగ్రెస్ పార్టీతో కలిసి బీజేపీపై గందరగోళ రాజకీయాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తోంది. ఇది వారి కుటిల ప్రయత్నం, కానీ వృథాప్రయాసగానే మిగిలిపోతుంది.దేశంలో నరేంద్ర మోదీ సుపరిపాలన అందిస్తున్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చాక అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ రామేశ్వరంలో రైల్వే బ్రిడ్జ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తున్నారు. ఆ కార్యక్రమానికి అనేక ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు, నాయకులు కలిసేందుకు సిద్ధమయ్యారని తెలిపారు..మోదీ పాలనలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక ? ఇలా అన్ని రాష్ట్రాల్లో సమగ్ర అభివృద్ధి జరుగుతోంది. దేశం ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తోంది.పేద ముస్లింలకు ఉపయోగపడే వక్ఫ్ సవరణ చట్టంపై కేవలం ఓటుబ్యాంకు రాజకీయాల కోసం డీఎంకే, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. .వక్ఫ్ సవరణ చట్టం ద్వారా లక్షలాది వక్ఫ్ భూములు అక్రమార్కుల చేతిలోనుండి బయటపడే అవకాశం ఉంది. ఈ చట్టాన్ని అందరూ సమర్థించాల్సిన అవసరం ఉందని తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బీజేపీ మరింత బలపడడం ఖాయం. రానున్న రోజుల్లో ఈ రాష్ట్రాల్లో కూడా ఎన్డీయే ప్రభ వెలగనుందన్నారు.

# కొత్తగూడంలో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం

మొదటిపేజీ తరువాయి

విస్తరించే అవకాశం ఉంది.

**ఫలించిన మంత్రి తుమ్మల కృషి....**

అపర చాణిక్యుడిగా...అభివృద్ధి ప్రదాతగా, విజన్ కలిగిన నేతగా మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రదాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చాలని పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వినతి పత్రాలు లేఖలు అందించి తన పంతం నెగ్గించుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా, దేశంలోనే మొట్టమొదటి ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. తన అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని ప్రతి అంశాన్ని ప్రతి పనిలో సహకరిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**భద్రాద్రికి మహర్దశ...యువతకు ఉద్యోగం...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ గా మార్చి మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. వేలాదిమంది విద్యార్థులు ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారయ్యే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్రస్థాయిలో ప్రవేశాలు కల్పించే అరుదైన అవకాశం లభించనుంది. దేశంలోని అన్ని రాష్ట్రాల నలుమూలల నుంచి విద్యార్థులకు చదువుతోపాటు ఉపాధి అవకాశాలు లభించాయి.

**ప్రత్యేక వనరులు... దేశ స్థాయిలో ఖ్యాతి...**

భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. ఇక్కడ బొగ్గుతోపాటు అన్ని ఖనిజాలు ( సహజ వనరుల) ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఉన్నాయి. నేషనల్ హైవే కి సమీపంలో 300 ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నావా లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి,ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు మరియు రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవు. అన్ని అవకాశాలు ఉన్న దృష్ట్యా ఇక్కడ ఎర్త్ సైన్సెస్ విద్యాలయం ఏర్పాటుకు అనుకూల అంశాలుగా ప్రభుత్వం గుర్తించింది.

## డ్రగ్స్‌తో అడ్డంగా దొరికినా పోలీస్ క్వీన్

**ఛండీఘడ్, తెలంగాణముచ్చట్లు :**

పంజాబ్‌కు చెందిన లేడీ కానిస్టేబుల్ అమన్‌దీప్ కౌర్ హెరాయిన్‌తో పట్టుబడి చర్చగా మారారు. భటిండా జిల్లా పోలీసులు, యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ బృందం గత బుధవారం సంయుక్తంగా జరిపిన ఆపరేషన్‌లో అమన్ దీప్ కౌర్‌ను అరెస్ట్ చేశారు.రెచ్చగొట్టే పాటలకు రీల్స్ చేయడం ద్వారా ఈ మహిళా కానిస్టేబుల్ పంజాబ్ లో ఫేమస్.సుమారు 17 గ్రాముల హెరాయిన్‌తో అమన్‌దీప్ కౌర్ పట్టుబడినట్టుగా పంజాబ్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (ప్రధాన కార్యాలయం) సుఖ్‌చైన్ సింగ్ గిల్ రిపోర్టర్లకు చెప్పారు.ఈ విషయంపై భటిండా నగర డిఎస్పీ హర్బాన్స్ సింగ్ దలివాల్‌ను సంప్రదించగా, మహిళా కానిస్టేబుల్ తన ఎస్‌యూ వెహికల్‌లో డ్రగ్స్ తరలిస్తుండగా భటిండాలో అరెస్ట్ చేసినట్టు చెప్పారు.ఎన్‌డీపీఎస్ చట్టంలోని వివిధ సెక్షన్ల కింద ఆమెపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు.అమన్‌దీప్ కౌర్ పంజాబ్‌లోని భటిండా జిల్లా ఫతే సింగ్ వాలా గ్రామానికి చెందినవారు. మన్సా జిల్లాలో ఆమె కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారని ఐజీ సుఖ్‌చైన్ సింగ్ చెప్పారు."కొన్ని రోజుల కిందటే ఆమె మన్సా నుంచి భటిండాకు తాత్కాలికంగా బదిలీ అయ్యారు" అని ఐజీ తెలిపారు.డ్రగ్స్‌తో పట్టుబడటంతో ఆర్టికల్ 311 కింద అమన్‌దీప్ కౌర్‌ను ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తూ డీజీపీ గౌరవ్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు.అమన్‌దీప్ కౌర్ పంజాబ్ పోలీసు వర్గాలలో 'ఇన్‌స్టా క్వీన్'గా పేరుగడించారు. పంజాబ్ పోలీసు యూనిఫామ్‌లో అనేక రీల్స్ చేసి, ప్రజలలో గుర్తింపు తెచ్చుకున్నారు.దీంతోపాటు ఆమె దాదాపు ప్రతిరోజూ రంగురంగుల దుస్తులు ధరించి రెచ్చగొట్టే పాటలకు రీల్స్ చేసి అప్‌లోడ్ చేస్తుండేవారు.అమన్‌దీప్ కౌర్ అరెస్ట్ అయిన తరువాత ఇన్‌స్టాలో ఆమెను అనుసరించేవారి సంఖ్య ఒక్కరోజులోనే 15వేలకు పెరిగింది.అమన్‌దీప్ కౌర్‌కు పెళ్ళయిందని, కొంతకాలంగా ఆమె భర్తకు దూరంగా ఉంటున్నారని పోలీసులు చెప్పారు.

## తెలంగాణ కొత్త సిఎస్‌గా కె.రామకృష్ణారావు ?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

రాష్ట్ర ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణారావు ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసింది, 1989 బ్యాచ్ కు చెందిన ప్రస్తుత సిఎస్ శాంతి కుమారి, 2021 జనవరి నుంచి సి ఎస్ గా వ్యవహరిస్తున్నారు.ఆమె పదవి కాలం వచ్చే నెలతో ముగియనుంది ఈ నేపథ్యంలోనే తదుపరి సిఎస్ గా కె. రామకృష్ణారావు, పేరును ఖరారు చేసినట్లు సమాచారం.1990 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన రామకృష్ణారావు తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తు న్నారు.రామకృష్ణారావు వచ్చే ఆగస్టులో రిటైర్ కానున్నారు. ప్రస్తుతమున్న ఐఏఎస్‌ల్లో శశాంక్గోయల్ తరువాత సీనియర్‌గా రామకృష్ణారావు ఉన్నారు. ఆర్థిక శాఖలో ఆయన చేసిన సేవలు, ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించడంలో ఆయన కున్న అనుభవం తొడ్పడు తుందని ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఆయనను సీఎస్‌గా నియమించాలనే ఆలోచన చేసినట్లుగా సమాచారం. రామకృష్ణారావు గతంలో నల్గొండ జాయింట్ కలెక్టర్‌గా, గుంటూరు కలెక్టర్‌గా పనిచేశారు. ప్రస్తుత సీఎస్శాంతి కుమారి, తన సర్వీసుకు వీఆర్ఎస్ తీసుకోవాలనే యోచనలో ఉన్నట్లుగా తెలిసింది. ఆమె వీఆర్ఎస్నిర్ణయాన్ని వచ్చేవారం ప్రకటించనున్నట్లుగా సమాచారం.దీంతో కొత్త సీఎస్‌గా కె. రామకృష్ణారావును నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయించి నట్లుగా సమాచారం. వాస్తవంగా శాంతి కుమారి ఈనెలఖరున పదవీ విరమణ చేయనున్నారు. అంత కంటే ముందుగానే ఆమె వీఆర్ఎస్ తీసుకోవాలని ఆలోచన చేస్తున్న ట్లుగా తెలిసింది. వీఆర్ఎస్ తరువాత శాంతి కుమారి ని చీఫ్ఇన్ఫర్మేషన్కమిషనర్‌గా నియమించ నున్నట్లుగా సమాచారం. ఆమె నియామకం ఇప్పటికే ఖరారు అయిందని, కేవలం అధికారిక ప్రక్రియ మాత్రమే జరగాల్సి ఉందని తెలి సింది. వచ్చే వారం సమాచార కమిషనర్‌లకు సంబంధించిన నియామక సమావేశం జరగనున్నట్లు గా తెలిసింది.సీఎం రేవంత్రెడ్డి అధ్యక్ష తన జరిగే సమావేశంలో ఆమెతో పాటు మరికొందరు సమాచార కమిషనర్ లుగా నియమించనున్నట్లుగా తెలిసింది.

## రామయ్య ఆలయంలో వసంత పక్ష ఉత్సవాలు

**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు :**

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారామచంద్ర స్వామి వారు పక్ష ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి.. ఉగాది నుండి వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవములు జరుగుతున్నాయి. ఈ ఉత్సవములు మొదటిగా ఉగాది నుండి నవమి వరకు మనకు వసంత నవరాత్రులు అని, రెండోది. సప్తమి నుండి పూర్ణిమ వరకు నవాహ్నిక బ్రహ్మోత్సవాలు అని ఈ రెండు కలిపి ఈ వసంత పక్ష ఉత్సవాలుగా ఈ భద్రాచల క్షేత్రంలో చేయడం అనేది సంప్రదాయ...బ్రహ్మోత్సవాలలో బాగంగా గరుడ పట ఆవిష్కరణ,, అగ్నిమథానం, హోమాలు నిర్వహిస్తున్నారు. ధ్వజారోహణ జరిగి ఆ గరుత్మంతుడికి నైవేద్యం పెట్టి ఆ ప్రసాదం సంతానం లేని వారికి ఇస్తే గర్భదోషాలు పోతాయి అని నమ్మకం. కళ్యాణ క్రతువులో భాగంగా శనివారం సాయింత్రం ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించి సీతారామచంద్ర. స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తారు.

# జోరుగా నకిలీ మద్యం!



**నల్లగొండ తెలంగాణ ముచ్చట్లు :**

నాన్ డ్యూటీ పెయిడ్(ఎన్‌డిపి)మద్యం విక్రయాలకు అడ్డా బ్రాండెడ్ బాటిల్స్ మూతలు తీయ డం.. తక్కు వ ధర లిక్కర్ కలవడం.. మళ్ళీ యధావిధిగా బాటిల్స్ తయారు చేయడం.. ఇదంతా కొందరు నిపుణులు చేసేపని. ఈ తతంగాన్ని గతంలో పోలీసులు ఛేదించారు. కట్టడిచేసే ప్రయత్నం చేశారు. కానీ ఇప్పుడు ఏకంగా స్పిరిట్, అందులో కలిపే లిక్విడ్స్‌తోనే బ్రాండెడ్ మద్యం తయారీ చేస్తున్నారు. ఇందులో నైపుణ్యత సాధించిన కొందరు కేటుగాళ్ళు స్పిరిట్‌ను ఖరీదైన లిక్కర్‌లో నింపి యథేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. నల్లగొండ జిల్లాలోని మారుమూల వైన్స్‌షాపులు, బెల్ట్‌షాపులను టార్గెట్‌గా చేసుకొని నకిలీ మద్యం దందా సాగిస్తు న్నారు. గత కొన్నేళ్ళుగా ఈ దందా సాగుతున్నట్లు చర్చ జరుగుతోంది. వ్యవసాయ క్షేత్రాలు, తోటల ను అడ్డాగా చేసుకొని మూడు పువ్వులు ఆరు కా యలుగా నకిలీమద్యం తయారీ చేస్తున్నట్లు తెలు స్తోంది. ఈ తయారీకి పెట్టుబడి పెట్టడం.. తయా రు చేసిన బాటిల్స్ పెద్దమొత్తంలో తరలిస్తూ విజయవాడకు చెందిన ఓ వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచా రం.నల్లగొండ జిల్లాలోని కనగల్, నాంపల్లి మం డలాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు విజయవాడ కు చెందిన సూత్రధారితో చేతులు కలిపి దందా సాగిస్తున్నట్లు తెలుస్తోంది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు నిఘా వేసి మెరుపుదాడులు చేయడంతో నకిలీ మద్యం దందా వ్యవహారం బట్టబయలైంది. కనగల్ మండలం, యడవల్లికి చెందిన ఓ పార్టీ నేత భార్గవ్ ఇంటిపై పోలీసులు దాడులు చేశారు. ఆయన నుంచి సమాచారం సేకరించి నాంపల్లి మండలం, గానుగుపల్లిలో పండ్ల వ్యాపారి రమేష్‌కు చెందిన వ్యవసాయ క్షేత్రంలో దాడులు చేసి 1500 లీటర్ల స్పిరిట్‌ను స్వాధీనం చేసుకున్నారు. గుంతలు తీసి పెద్దపెద్ద డ్రమ్ముల్లో దాచిన స్పిరిట్‌ను పట్టుకున్నారు. ఈ వ్యవహారాన్ని పోలీసులు సీరియస్‌గా తీసుకొని అసలు సూత్రధారులు, పాత్రధారులను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు తీగంతా లాగి అసలు డొంకను కదిలించేందుకు కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది. స్పిరిట్‌తో బ్రాం డెడ్ మద్యం తయారీ చేస్తున్నట్లు కేటుగాళ్ళ ఒప్పుకోవడం.. వైన్స్‌షాపులు, బెల్ట్‌షాపులకే విక్రయాలు చేసినట్లు చెప్పడంతో ఖరీదైన మందు తాగిన మందుబాబులు తాము తాగింది స్పిరిటా? అంటూ భయపడిపోతున్నారు. వ్యవసాయ క్షేత్రాలు, బత్తాయితోటలను సేఫ్‌జోన్ లుగా ఎంచుకున్న కేటుగాళ్ళు స్పిరిట్‌తో నకిలీ మద్యం తయారీ చేస్తున్నారు. జిల్లాలోని పలుప్రాంతాల్లో ఈ దందా సాగుతున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా నల్ల గొండ నియోజకవర్గంలోని కనగల్ మండలంలో.. మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి, మరిగ్రూడ, చండూరు తదితర ప్రాంతాల్లో దందా సాగి స్తున్నట్లు తెలుస్తోంది. లోతైన గుంతలు తీసి పెద్దపెద్ద డ్రమ్ముల్లో స్పిరిట్‌ను ఉంచి అవసరమైనప్పుడు బయటకు తీస్తూ లిక్కర్ తయారు చేయడం.. అక్కడి నుండి గుట్టుచప్పుడు కాకుండా వైన్స్‌షాపులు, బెల్ట్‌షాపులకు సప్లయి చేస్తున్నట్లు పోలీసు విచారణలో వెల్లడైనట్లు సమాచారం. ఎన్‌డిపి మద్యం.. నకిలీమద్యం.. సీసాల మూతలు పీకి నీళ్ళు కలిపి మందు తయారు చేయడం.. నాటుసారా తయారీ.. వంటి ఘటనలు జరుగ కుండా ఎక్సైజ్ శాఖ నిరంతరం నిఘా పెట్టాలి. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ కట్టడిచేసే పనిలో నిమగ్నం కావాలి. కానీ తాజా పరిస్థితులు చూస్తుంటే నల్లగొండ జిల్లాలో ఎక్సైజ్ శాఖ పనితీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. టాస్క్‌ఫోర్స్ పోలీసులు నకిలీ మద్యం తయారీని గుట్టురట్టు చేసే వరకు ఎక్సైజ్ శాఖ ఏమాత్రం శ్రద్ధ వహించకపోవడంపై పలు ఆరోపణలు వస్తు న్నాయి. తయారీదారులు.. విక్రయదారులపై తూ తూ మంత్రంగా దాడులు చేసి 'మమ' అనిపిస్తు న్నారని మందుబాబులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో స్పిరిట్, లిక్విడ్స్‌తో పెద్ద మొత్తంలో బ్రాండెడ్ బాటిల్స్ తయారుచేస్తుంటే ఎక్సైజ్ అధికారులు మొద్దునిద్రపోతున్నారని మండిపడుతున్నారు. ఇప్ప టికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి నకిలీ మద్యం తయారీని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అనంతగిరిలో 500 ఏళ్ల నాటి శిలాశాసనాలు

**వికారాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

భారత దేశం అనేక సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు పుట్టినిల్లు. దేశాన్ని పాలించిన అనేక మంది రాజులు దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. అయితే వాటికి సంబంధించిన ఆనవాళ్లు అప్పుడప్పుడు బయట పడుతున్నాయి. తాజాగా తెలంగాణలోని రాజన్న సిరిసిల్ల జిల్లా అనంతగిరిలోని నరసింహులగుట్ట వద్ద భారత పురావస్తు సర్వే సంస్థ బృందం 1517 అఇ నాటి 500 సంవత్సరాల పురాతన తెలుగు శిలా శాసనాన్ని కనుగొంది. ఈ శాసనం స్థానిక హిందూ దేవతలను స్తుతిస్తూ, అనంతగిరి కొండపై విష్ణు ఆలయ నిర్మాణాన్ని నమోదు చేస్తుందని అధికారులు వెల్లడించారు. ఈ ఆవిష్కరణ ఆంధ్రప్రదేశ్‌లోని లంకమల రిజర్వ్ ఫారెస్ట్‌లో 800 నుండి 2000 సంవత్సరాల నాటి శాసనాలు కనుగొన్న కొన్ని నెలల తర్వాత జరిగింది. ఈ సర్వేలో మెగాలిథిక్ కాలం (ఇనుప యుగం) నాటి శిలా కళాఖండాలు కూడా బయటపడ్డాయి. మూడు శిలా ఆశ్రయాలు కనుగొనబడ్డాయి, వీటిలో ఒకదానిలో జంతువులు, రేఖాగణిత నమూనాలు, మానవ బొమ్మలతో కూడిన చరిత్రపూర్వ చిత్రాలు ఉన్నాయిఈ చిత్రాలు 2500 ఃఅ నుంచి 2వ శతాబ్దం మధ్య కాలానికి చెందినవని, ఎరుపు ఓచర్, కయోలిన్, జంతువుల కొవ్వు, పిండిచేసిన ఎముకల వంటి సహజ పదార్థాలతో రూపొందినవని తెలిపారు. ఇటీవలి కాలంలో ఇది అతిపెద్ద పురావస్తు ఆవిష్కరణగా పరిగణించబడుతోంది. తెలంగాణ రాష్ట్రం శాసనాలు, శిలా కళల పరంగా సుసంపన్నమైన చరిత్రను కలిగి ఉంది. గత ఏడాది వికారాబాద్‌లోని కంకల్ గ్రామంలో చాళుక్య కాలం నాటి మూడు శాసనాలు బయటపడ్డాయి. రాష్ట్రంలో తెలుగులో తెలిసిన అతి పురాతన శాసనం కీసరగుట్ట శాసనం, అలాగే కరీంనగర్‌లోని బొమ్మలగుట్ట, వరంగల్ లో 9వ శతాబ్దం నాటి శాసనాలు కూడా ఉన్నాయి.ఈ కొత్త ఆవిష్కరణలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి దోహదపడతాయి. అనంతగిరి శాసనం మరియు లంకమల చిత్రాలు ప్రాంతీయ చరిత్రలోని విభిన్న కోణాలను వెలికితీస్తాయి. అ ఐ ఈ పరిశోధనలను కొనసాగిస్తూ, ఈ ప్రాంతాల్లో మరిన్ని ఆసక్తికర విషయాలను కనుగొనే అవకాశం ఉందని భావిస్తోంది. ఈ శాసనం గురించి ఖచ్చితమైన వివరాలు అంటే దానిలోని కంటెంట్, దాన్ని ఎవరు వేయించారు, లేదా దాని ప్రాముఖ్యత ఏమిటి అనే విషయాలు ఇంకా పూర్తిగా వెల్లడికాలేదు. ఇది తెలుగు లిపి మరియు భాషా వాడకంలోని పరిణామాన్ని అర్థం చేసుకోవడానికి దోహదపడవచ్చు.

## విస్తరణ... ఇంకా ఉంది

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**

ఈసారి కచ్చితంగా జరుగుతుంది అనుకున్న తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మళ్లీ వాయిదా పడిపోయింది.. డైలీ సిరియల్ లా వ్యవహారంనడుస్తోవది. కొత్త మంత్రుల ఎంపిక విషయంలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ నెల 3న విస్తరణ జరుగుతుందని అందరూ ఊహించినప్పటికీ, చివరి నిమిషంలో ఢిల్లీ నుంచి కొత్త ట్విస్ట్‌లు తెరపైకి వచ్చాయి. మంత్రుల జాబితా ఖరారైనట్లు పార్టీ ముఖ్య నేతలు భావించినా, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కొన్ని పేర్లపై అభ్యంతరం వ్యక్తం చేయడంతో పరిస్థితి మారింది. దీంతో, కొత్త జాబితా కోసం పార్టీ నేతలు మళ్లీ కసరత్తు ప్రారంభించారు, మరో ఇద్దరి పేర్లు చర్చలోకి వచ్చాయి.రాష్ట్ర కేబినెట్‌లో ఆరు స్థానాలు ఖాళీగా ఉండగా, సామాజిక, ప్రాంతీయ సమీకరణల ఆధారంగా నలుగురిని ఎంపిక చేసేందుకు గత నెలలో ఢిల్లీ(లో నిర్ణయం జరిగింది. ఉగాది సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్‌తో సమావేశంలో కూడా విస్తరణ గురించి సూచనలు ఇచ్చారు. కానీ, రాహుల్ గాంధీ కొమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ఇప్పటికే కొమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండగా, ఆయన సోదరుడికి మరోసారి అవకాశం ఇవ్వడం ఎందుకని రాహుల్ ఆరా తీశారు. అయితే, రాజగోపాల్‌కు పార్టీలో చేరినప్పుడే మంత్రి పదవి హామీ ఇచ్చామని నేతలు వివరించినప్పటికీ, తుది నిర్ణయం కోసం వేచి చూడాలని రాహుల్ సూచించినట్లు తెలుస్తోంది.ఇదిలా ఉంటే.. సీనియర్ నేత జానారెడ్డి హైకమాండ్‌కు రాసిన లేఖ సంచలనంగా మారింది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేదని, వాటికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. సామాజికవర్గాల వారీగా కూడా పలువురు నేతలు ఢిల్లీలో లాబీయింగ్‌ను తీవ్రతరం చేశారు. ఇప్పటివరకు సుదర్శన్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, వట్టిక శ్రీహరి, వివేక్ పేర్లు ఖరారైనట్లు ప్రచారం జరిగినా, రాహుల్ అభ్యంతరంతో ఈ జాబితాలో మార్పులు సంభవించే సూచనలు కనిపిస్తున్నాయి సీనియర్లు, సామాజిక అంశాలు, జిల్లాల ప్రాతినిధ్యం వంటి అంశాలు తెరపైకి రావడంతో విస్తరణ జరగడానికి బ్రేక్ పడినట్లయింది.

## పురుషుల కోసం హీ టీం ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :**

నేటి కాలంలో అమ్మాయిలు చాలా మంది అబ్బాయిలపై కేసులు పెట్టి చాల వేధిస్తున్నారని లా స్టూడెంట్ విద్యార్థి కెవిన్ కృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. హైదారాబాద్ ఇందిరా పార్క్ వద్ద మహిళల వేధింపుల పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు షీ టిం ఎలా ఉందో పురుషులకు కూడా హీ టీం ను ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తాను కూడా 30 లక్షల ఓ సినిమాకు పెట్టుబడి పెట్టి మోసపోయానని తెలిపారు. దీంతో ఓ అమ్మాయిని ఆశ్రయించగా చివరకు తనను మోసగించిందని దుయ్యబట్టారు. చివరకు తను ఏమి చేసేది లేక కేసు పెట్టడంతో అందరూ ఆమె వైపే వత్తాసు పలకడం జరిగిందన్నారు. దీంతో తాను చదువుకున్న సర్టిఫికెట్లు, ఉద్యోగం కోల్పోయి వీధిన పడ్డానని గోడు వెళ్లబోసుకున్నాడు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in